THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100137 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 283 ** హైదరాబాద్, శనివారం, 30-10-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఉదకమండలంవద్ద రేడియో టెలిస్కోప్

కాశీ పరిశోధనా సంస్థ ఏర్పాటు

ఉదకమండలం, అక్టోబర్ 29

మౌలిక పరిశోధనా వ్యవహారాల కొరకు ఉదకమండలం సమీపాన ఒక రేడియో టెలిస్కోపు ఏర్పాటు చేయదలిచారు. ఇది ప్రపంచములో రెండ్లి అతిపెద్ద మరియు మైదానిగా ఉండగలదని తెలుస్తున్నది.

ఈ ప్రదేశములోనే కాస్మిక్ కిరణాల పరిశోధనా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడము సంభవము కాగలదని తెలుస్తున్నది.

సమితివంటిప్రపంచసంస్థపాకిస్తానీలకులొంగిప్రవర్తించడమా?



హైదరాబాద్ మేయరు శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి, గుజరాత్ మాజీగవర్నరు మెహిదీ నవాజ్ జంగ్ లు, 28 తేదీన తిరుమలగిరిలోని నం. 8 కి ఫోర్టు ఆసుపత్రిని సందర్శించి జవాన్లకు పండ్లు, పుస్తకాలు ఇతర వస్తువులు పంచి పెట్టారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సమావేశం

విద్యార్థుల ప్రమోషన్ కై వైస్‌ఛాన్సలర్ తీసుకొన్న చర్యలకు ఆమోదం

హైదరాబాద్, అక్టో 29

ఉస్మానియా విశ్వవిద్యాలయము అకడమిక్ కౌన్సిల్ 16వ సమావేశం నేడు అర్ట్సు కాలేజీ భవనములో జరిగింది. విద్యార్థుల ప్రమోషన్ బాధితులకు సంబంధించి 8వ్వ డిగ్రీ కోర్సు (కొత్త నిబంధనలు)లో పి ప్రిలిమినరీ అక్టోబరు నుండి దాదాపు ప్రత్యేక తరగతులు ప్రారంభించడానికి ఉపాధ్యాయులు డా. డి. యస్. రెడ్డి తీసుకొన్న చర్యను ఈ సమావేశం ఆమోదించింది.

కౌన్సిల్ సమావేశానికి వైస్ ఛాన్సలర్ డా. డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. హిందీ మహావిద్యాలయంలో కామర్సు విషయాలను హిందీభాష ద్వారా బోధించే అంశాన్ని అడ్-హాక్ కమిటీ స్థాయిలో చర్చించి అనుమతించాలని కామర్సు విభాగం డీన్ ప్రొఫెసర్ రామ సాధమ్ సూచించారు.

ఆసూచనను అంగీకరిస్తూ ఈఅంశం విశ్వవిద్యాలయ విధానానికి సంబంధించినది కాబట్టి మొదలు సబ్‌కమిటీ చర్చించాలని డా. రెడ్డి అన్నారు.

కురుక్షేత్ర విశ్వవిద్యాలయంవారు కెమిస్ట్రీలో, లెక్కలలో యమ్-యస్సీ డిగ్రీకోసం జరుపుతున్న పరీక్షలను గుర్తించాలని స్థాయి సంఘం చేసిన తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది- అలాగే మద్రాసు, కేరళ, పంజాబ్, ఆంధ్ర పూర్ విశ్వవిద్యాలయాలకు చెందిన కొన్ని కోర్సులను కూడా కౌన్సిల్ గుర్తించి ఆమోదించింది-

సెలవులలో విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి సేవ చేయాలనే అంశాన్ని పాఠ్యక్రమంలో చేర్చాలని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా॥ బి-యస్-మూర్తి ప్రతిపాదించారు ఈఅంశాన్ని పాఠ్యక్రమంలో ఒకభాగముగా చేర్చవలెనా లేదా అనేదానిలో ముఖ్యంగా పాల్గొనాలనే అంశం ఇతర నిబంధనలు చాలా ఎదుర్కొనవలసి వస్తుందని వైస్-ఛాన్సలర్ అభిప్రాయం వెలిబుచ్చారు-

కరీంనగర్ యస్-ఆర్-ఆర్ కాలేజీకిచెందిన బ్యాకింగ్, కోఆపరేషన్ విషయాలను, అదిలాబాద్ ఆర్ట్సు-సైన్సు కాలేజీవారి బి-ఎ కోర్సును, నిజామాబాదు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలవారి బి-యు-సి హ్యూమానిటీస్ ను కుషాబాయ్ నగరు సైన్సు కళాశాల వారి బి-యు-సి హ్యూమానిటీస్, ఖమ్మం ఆంధ్ర మహిళా కళాశాలవారి బి-యు-సి సైన్స్ అండ్ హ్యూమానిటీస్ కోర్సులను విశ్వవిద్యాలయానికి అనుబంధంగా చేర్చుకోవాలనేఅంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది-

డా॥ డి-యస్-రెడ్డి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సభ్యుడుగా నియుక్తులైనసందర్భంగా వారిని కౌన్సిల్ సన్మానించింది-

---

భారత దేశాన్ని ఏ దేశమూ అణచలేదు

కేంద్ర విద్యామంత్రి చాగ్లా ప్రకటన

చండీగర్, అక్టో 29

భారత దేశాన్ని ప్రపంచములోని ఏశక్తి బానిసము చేయలేదని కేంద్ర విద్యామంత్రి ఎం.సి. చాగ్లా ఇచ్చట ప్రకటించారు ఎన్.సి.సి. క్యాడెట్ లో ప్రసంగిస్తూ కాశ్మీర్ ముస్లిం, బొంబాయిలపలె భారత దేశంలో అంతర్యాగమని కాశ్మీర్‌పై దాడి మిగత దేశంపై దాడిగానే భావిస్తున్నామన్నారు. మనమాతృభూమి రక్షణ మన ప్రధాన కర్తవ్యమని చెప్పారు.

శంకరమఠంలో మహారుద్రయాగం ప్రారంభం

హైదరాబాద్, అక్టో 29

నల్లకుంట శంకరమఠంవద్ద నిన్న వేదపఠనం, మంత్రోచ్చారణలతో మహారుద్రయాగం ప్రారంభ మయింది.

సుఖశ్యాన్ని సమాజ అభివృద్ధిని అరుగు ఈయాగము బాల్గురోజులపాటు జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పెచ్ ఎ అయ్యరు యజ్ఞమునకు ప్రారంభోత్సవము జరిపారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ రాష్ట్రాలనుండి వచ్చిన 40మంది ఋత్విజులు ఈయజ్ఞములో పాల్గొంటున్నారు, అనేకమంది భక్తులు విచ్చేశారు న్యాయశాఖామంత్రి శ్రీ వి. వి నరసింహారావు నిన్న సాయంకాలము యజ్ఞశాలకు విచ్చేశారు.

----0

మాస్కోకు నవంబర్ 9న భారత ఆర్థికమంత్రి రాక

మాస్కో, అక్టోబరు 29

నవంబర్ 9వ తేదీన భారత ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి మాస్కోకు వస్తారు. సోవియట్ యూనియన్‌లో కృష్ణమాచారి కార్యక్రమాన్ని గూర్చి తెలుసుకొని అవసరపర్యాట్ల చేసేందుకు మాస్కోలోని భారత రాయబారి టి. ఎన్ కౌల్ ప్రాగ్ వెళ్లారు. శ్రీ కౌల్ నవంబరు 7వరకు ఇక్కడికి వస్తారు.

భారత-పాకిస్తాన్ల యెడల సమదృష్టి

కాముల పదర్శిస్తున్నటులు బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి ప్రకటన

లండన్, అక్టో 29

బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ శాఖ ఉపమంత్రి లార్డ్ చాన్సెలర్ పార్లమెంటు ఎగువసభలో (హౌస్ ఆఫ్ లార్డ్సులో) ప్రసంగిస్తూ, ఆర్థికసహాయం చేయటంలో పాకిస్తాన్ యెడల గానీ భారతదేశం ఎడల గానీ బ్రిటన్ పక్షపాతాన్ని ప్రదర్శించలేదని అన్నారు.

బ్రిటన్ భారత దేశంయెడల పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నదని పాకిస్తాన్‌లో ఆందోళన పడుతున్నారని, ప్రస్తావించిన లార్డుల్లయిటన్‌కు సమాధానం చెబుతూ, ఉపమంత్రి ఈ విషయాన్ని వివరించారు.

యజమానులు కార్మికులమధ్య సామరస్యం

వెంపొందాలని రోడ్ రవాణా సంస్థచెయిర్మన్ శ్రీ వి.వి. రాజు ప్రసంగం

హైదరాబాద్, అక్టో 29

రోడ్డురవాణా సంస్థ చెయిర్మన్ శ్రీ వి. వి. రాజు కార్మికుల విద్యా కేంద్రంలాంటి కేంద్రాలందు పరిశ్రమల యజమానులకు కూడా తర్ఫీదు నిచ్చినచో యజమానులు-కార్మికుల మధ్య సంబంధాలు మెరుగై అదనపు ఉత్పత్తికి, ముఖ్యముగా ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో, సహకరించగలదని అభిప్రాయం వెల్లడించారు.

ముషీరాబాదు కార్మిక సంక్షేమ కేంద్రంవద్ద ఈనెల 28 తేదీ 15 మంది శ్రీ కార్మికులతోసహా 60మంది కార్మికులకు సర్టిఫికెట్లు బహుమతులు ఆయన పంచిపెట్టారు.

కొందరు యజమానులు, ప్రభుత్వ సీనియర్ ఉద్యోగులు కార్మికుల వాస్తవ ఇబ్బందులను అర్థంచేసుకోకపోవడమువల్లనే కార్మికులలో అసంతృప్తి నెలకొనుతున్నదని శ్రీ రాజు అన్నారు.

కర్మాగారములలో క్రమశిక్షణ నెలకొల్పుటకై కార్మికులను దండించుటకూ, కార్మికుల న్యాయసమ్మతమైనకోర్కెలకోసం పాటుపడు కార్మిక సంస్థలతో సహకరించవలసిందని ఆయన యజమానులను అభ్యర్థించారు.

శ్రీ వి. వి. రాజు కార్మికశాఖా మంత్రిగా ఉన్న కాలములో కార్మిక విద్యా కేంద్రాలను ఏర్పాటుచేశారని ప్రాంతీయ డైరెక్టరు యస్. ఎ. యమ్. మూసా వక్త పరిచారు. ఈ సంస్థ లక్ష్యములను వివరిస్తూ ఈసంస్థ కార్మిక యూనియన్‌లను పటిష్ఠం చేస్తుందని. యజమానులు కార్మికులకు మధ్య సామరస్యమును నెలకొల్పుతుందని, ఆయన చెప్పారు.

సోమవారానికి భద్రతా సమితి సమావేశంవాయిదా

లక్ష్యరాజ్యసమితి, అక్టో 29

భద్రతా సమితి సమావేశం కాశ్మీరు వివాదంలో ఎట్టి నిర్ణయము తీసుకోకుండానే వాయిదా పడింది. సమావేశము తిరిగి సోమవారం (భారత కాలమానము ప్రకారం) మంగళవారం తెల్లవారు ఝామున రెండుగంటలకు జరుగుతుంది.

ఈ సమావేశంలో ఏదో ఒక రూపములో ఒక తీర్మానం ఆమోదించడానికి అవకాశం వున్నది.

ప్రెంచి ప్రతినిధి రోజర్ సైడెక్సు ప్రసంగిస్తూ, సైన్యాలను ఉపసంహరించమని భారత-పాకిస్తానులకు విజ్ఞప్తిచేస్తే బాగుంటుందని అన్నారు.

సైన్యాల ఉపసంహరణ క్లిష్ట సమస్య గనుక లక్ష్యరాజ్య సమితి ప్రతినిధి. యుద్ధరంగంలోనే ఉభయ సైన్యాలతో సంప్రదించి, ఈ కార్యాన్ని సాధించాలని సూచించారు.

భారత-పాకిస్తాను వివాదం భద్రతా మండలిత్వంవల్లనే పరిష్కరించబడుతుందని, సమస్యా పరిష్కారానికి తీసుకొనదగిన సూచనలుచేయుటే భద్రతా సమితి బాధ్యతని వివరించారు.

బొలివియా సైనా ప్రతినిధి కూడా ఇదే భావాలను వ్యక్తము చేశారు.

సమావేశం జరుగుటకు ముందు, రష్యా ప్రతినిధి భారత ప్రతినిధి వర్గాన్ని కలుసుకొని సంప్రదించారు. ఇంతకు ముందు చీనా భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌ను కూడా కలుసుకొన్నారు.

రష్యా భారత దేశాన్ని బలపరచుతున్నది. భారత దేశానికి అంగీకారయోగ్యంగాని తీర్మానాన్ని సమితి అంగీకరించే ప్రమాదమేవుంటే, దానిని వీటో చేస్తామని రష్యా ప్రతినిధి తెలిపిస్తున్నారు.

కాల్పుల విరమణ కట్టుదిట్టముగా అమలు జరిపి, తక్షణ సైన్యాల ఉపసంహరణకు తోడ్పడుటమే సమితి ప్రధాన కర్తవ్యంగా ఉండాలని మలేషియా ప్రతినిధి శ్రీ రాధాకృష్ణ రమణి అన్నారు.

××

నాల్గవ ప్రణాళికలో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలు

బొంబాయి, అక్టో 29

మొదటిమూడు ప్రణాళికల్లో ప్రయాణికుల రవాణా సౌకర్యాల కల్పనలో 15శాతం అవకాశంకల్పించబడిందని ఇప్పుడు నాల్గవ ప్రణాళికలో 20 శాతం ప్రయాణీకుల సౌకర్యాలు పెంచబడుతాయని రైల్వేబోర్డు చైర్‌మెన్ కృపాల్ సింగ్ తెలిపారు

నాల్గవ ప్రణాళికకాలంలోరైల్వేలు 821మిలియన్ టన్నుల సామగ్రిని రవాణాచేయవలసి ఉన్నదని మూడవ ప్రణాళికకాలంలో 206 మిలియన్ టన్నులసామగ్రి రైల్వేల ద్వారా రవాణా కాగలదని అంచనా వేయబడిందన్నారు కృపాల్ సింగ్.

డా॥ జయసూర్య స్మారక నిధికి నిజాం చక్కెర ఫ్యాక్టరీ భూరి విరాళం

హైదరాబాద్, అక్టోబరు 29

నిజాం చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యము వారు డా॥ ఎస్. ఎం. జయసూర్య స్మారక సంఘానికి రూ. 10 వేలు విరాళము ఇచ్చింది. నగరములో హోమ్యోపతి కాలేజీ ఏర్పాటుకై స్మారక సంఘము ఇప్పటికి 86వేలు సమకూరు చేసింది.

నవంబర్ 8 న ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 29

కేంద్ర హోంమంత్రి శ్రీ జి-ఎల్-నందా ముఖ్యమంత్రుల సమావేశాన్ని నవంబరుకు ఏర్పాటు చేశారు-

ఒకరోజుపాటు జరిగే ఈసమావేశంలో పరిహద్దులు, అంతరిక భద్రతల విషయం, జాతీయ హోంగార్డుసంస్థ 10 లక్షల మందిని సమకూర్చే టార్గెట్ సాధన గురించినవిషయం పరిశీలనకు రాగలదు-

---

ఆఫ్రో-ఆసియా విదేశాంగ మంత్రుల సమావేశంలో అవ్యవస్థ

ఎటూతేలని స్థితిలో నేటికి వాయిదా

అల్జీర్సు, అక్టో 29

ఆఫ్రో-ఆసియా దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నేడు ఆదోమయా వస్థతో-అవ్యవస్థతో ప్రారంభమై రేపటికి వాయిదా పడింది ఈ సమావేశం ప్రారంభాన్ని శనివారం వాటికి వాయిదా వేస్తున్నామని అల్జీరియన్ అధికారులు ఏకపక్షంగా ప్రకటించారు.

ఈ సమావేశానికి హాజరు కావడానికి 22దేశాల విదేశాంగ మంత్రులు కొందరు ప్రతినిధులు నేటివరకు వచ్చారు

ఈ సమావేశాన్ని విదేశాంగ మంత్రుల సమావేశం అనికాకుండా ఆయా దేశాల ప్రతినిధివర్గాల నాయకుల సమావేశంగానే ఉంచాలని అల్జీరియన్ ప్రభుత్వం నిర్ణయించింది కాని ప్రతినిధి వర్గాలకు ఈ సమావేశం విదేశాంగ మంత్రుల సమావేశమ సమాచారం అందజేశారు.

సమావేశం సాయంత్రం 5గంటలకు ప్రారంభం కాగానే రెండు పార్టుల విద్యుద్దీపాలు ఆరిపోయి ప్రతినిధులందరూ మీ చేయలేని స్థితిలో పడిపోయారు సమావేశం ప్రారంభం కాగానే సైనా సభలలో పాల్గొనక పోవడం గురించి చర్చ ప్రారంభమైనది.

తర్వాత ఈ రెండుఆఫ్రో ఆసియా మహాసభలను వాయిదా వేయడానికి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కొన్ని దేశాలు రహస్యంగా ప్రయత్నిస్తున్నాయి

ఈనాటి ప్రతినిధివర్గాల నాయకుల మావేశానికి ప్రత్యేకించి పాకిస్తాన్ ప్రతినిధులు హాజరుకాలేదు. కాని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మాత్రం హాజరైనారు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తూ పాకిస్తాన్ రాయబారి కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు సమావేశం వివరాలను తెలుపుతున్నారు.

సెటో సంఘంలోని ఇరాన్, టర్కీ దేశాలు హాజరైనా పాకిస్తాన్ హాజరు కాకపోవడం ప్రత్యేకంగా ఆశ్చర్యపడవలసిన విషయం,

ఈ నాటిసమావేశానికి ఎనిమిది మంది విదేశాంగమంత్రులు లావోస్ విదేశాంగమంత్రి పాల్గొన్నారు.

నిజాం ఆరోగ్యం బాగానేఉన్నది

హైదరాబాద్, అక్టో 29

నిజాం ఆరోగ్యం సాధారణ స్థితిలోనే ఉన్నదని ఇటీవల నిజాం తీవ్ర అనారోగ్యంలో ఉన్నారని ప్రచారమైన వార్తలు అసత్యాలని నిజాం భవన ప్రతినిధి తెలిపారు. నిజాం వయస్సు 80 సంవత్సరాలు. కావున సహజమైన బలహీనత వారికి కలదు.

భారతాంతరంగిక వ్యవహారాల్ని భద్రతాసంఘం ఎలా చర్చిస్తుంది?

కాశ్మీర్‌పై రాజీలేరంగానిచర్చలుగాని సాగవని ప్రధాని శ్రీ శాస్త్రి హెచ్చరిక

గౌహతి, అక్టోబరు 29

ఐక్యరాజ్య సమితివంటి ఉన్నత సంప్రదాయాలు పాటించవలసిన ప్రపంచ సంస్థలోకూడా ఒత్తిడులు తెచ్చి నిర్ణయాలు చేయించుకోడం జరుగుతుంటే ఆశ్చర్యమనిపిస్తున్నది. తుచ తప్పకుండా యుద్ధవిరమణను పాటించాల్సిందిగా పాకిస్తాన్‌ను ఆదేశించడం పోయి భద్రతాసంఘం పాకిస్తాన్ కోర్కెను వెనుక వేసుకువచ్చి కాశ్మీరుసమస్య రాజకీయ పరిష్కారానికి తలపడడం ఎలా సాధ్యపడుతుంది? కాశ్మీరు భారతదేశానికి చెందిన ప్రాంతమైనప్పుడు పాకిస్తాన్ డిమాండును భద్రతా సంఘం ఎలా బలపరచగలుగుతున్నది?—అది ప్రధాని శ్రీ లాల్ బహాదురుశాస్త్రి నేడు అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సవాలు చేశారు.

ఐక్యరాజ్య సమితి ప్రపంచసంస్థయే కావచ్చునాని ఒక సార్వభౌమాధికారం గల స్వతంత్రదేశపు అంతరంగిక వ్యవహారాలలో తోడ్పాటు కల్పించుకొనే అధికారం దానికిలేదు-ఈసంగతి భారత విదేశాంగమంత్రి సమితి కార్యదర్శికి పిన్నవార్లో చెప్పారు-అయినా పాకిస్తాన్ ఒత్తిడిపై సమితి పాకిస్తాన్ కోరికనట్లే నడుచుకోవడం ఆశ్చర్యకరంగా ఉందని శ్రీ లాల్ బహాదరు శాస్త్రి అన్నారు-

సరిహద్దు రాష్ట్రము అస్సాంకు ప్రథమ పర్యాయముగా ఈ సాయంత్రము విచ్చేసిన ప్రధానమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి విమానాశ్రయములో ప్రజలు ఘన స్వాగతము ఇచ్చారు. అస్సాంలో రెండు రోజుల పాటు పర్యటించడానికి శ్రీ శాస్త్రి ప్రధాన మంత్రి పదవి స్వీకరించిన తరువాత మొదటి సారిగా నేడు ఇక్కడికి వచ్చారు. వేలాది ప్రజలు పైనైనివారు దారులు చేశారు ప్రధాని శాస్త్రితో పాటు పలువురు కూడా ఉన్నారు. విమానాశ్రయములో అస్సాం - బాగాలాండ్ గవర్నరు శ్రీ విష్ణుసహాయ్, ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, పి. పి. సి. అధ్యక్షులు శరత్ చంద్ర సిన్హా, ఇంకా ఇతర ప్రముఖులు శ్రీ శాస్త్రికి స్వాగత మిచ్చారు.

ప్రధాని శ్రీ శాస్త్రి అస్సాం పి. సి. సి. ప్రత్యేక సమావేశములో మాట్లాడుతూ పాకిస్తాన్ ఎప్పుడూ కూడా కాశ్మీరులో అల్లర్లు లేపడానికి ప్రయత్నించి ఆటంటనే సమితికి ఫిర్యాదు చేసుకోడము పరిపాటిగా పెట్టుకున్నదని ఈసారి అది అంతే చేసిందనీ వివరించారు. కాశ్మీర్ వ్యవహారములో రాజీ లేరముగాని చర్చలు గాని ఏమి సాగవు. జమ్మూ-కాశ్మీర్ శాంతభద్రతాగము. అంతే అని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

భద్రతా సంఘం భారతాంతరంగికమైన కాశ్మీరును గురించి చర్చించడానికి ఉపక్రమిస్తే మన ప్రతినిధివర్గము వాకౌట్ జరిపింది. భారతదేశపు అంతరంగిక విషయాలు చర్చించే హక్కు భద్రతా సంఘానికేలేదు కాబట్టే మన ప్రతినిధివర్గం చర్చలకు హాజరు కాదలచలేదు ఉపఖండాన్ని అమెరికా ప్రతినిధి అవమానపరచేశారు. బ్రిటన్ ప్రతినిధి కూడా తొలిపారిగా భారత పైజరిపట్ల అవగాహన దృష్టి కెల్లడించాడు ఒక్క తోర్డాన్ తప్ప భద్రతాసంఘ సభ్య దేశాలన్నీ ఉపఖండంపై తమ దృక్పథాలను సవరించుకుంటున్నాయి అని శ్రీ శాస్త్రి వివరించారు.

జైపూర్ లో రక్షణ మంత్రి

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవ్వన్ నేడు జైపూర్ వచ్చారు. ఆయన విద్యార్థులు. ఎన్. సి. సి. కేడెట్ల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రపంచంలో ఏశక్తి కాశ్మీర్‌ను భారతదేశంనుండి [illegible] గలదో [illegible] ప్రకటించారు. బ్రిటిష్ వారు [illegible] పోయిన ద్విజాతి సిద్ధాంతం ఇండో-పాక్ యుద్ధ [illegible] ఇది మరికొంత కాలం [illegible] ఇందుకు దేశం సిద్ధంగా [illegible] ఆయన కోరారు. శ్రీ చవ్వన్ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ పాకిస్తాన్ కైదాలు కలిసి యుద్ధానికి వచ్చినా భారతదేశం ఇదేరీతిలో ఎదుర్కొంటుందన్నారు. దేశాన్ని స్వయం పటిష్ఠం చేయడ కోసం స్వయం సమృద్ధం చేయాల్సిందిగా ఆయన కోరారు.

బుధవారంనాటి ఘర్షణల్లో 4గురు పాక్ అధికారుల మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

గత బుధవారముపాడు జరిగిన దక్షిణాంగాను, ఛాసిన్‌కు ఉత్తరముగాను, ఫజిల్కా ప్రాంతంలోను పాకిస్తానీ దళాల యుద్ధవిరమణ ఉల్లంఘనల్ని నిరోధించడానికి భారత సేనలు ఆత్మరక్షణకై తీసుకున్న చర్యల ఫలితముగా ఒక పాక్ సేనాని, ముగ్గురు ఇతరస్థాయి సైనికాధికారులు చనిపోయారు,మరో నల్గురు గాయపడ్డారు.

అక్టోబర్ 27 నరుగు మూడ్ కు తూర్పుగా కూడా పాక్ దళాలు చొచ్చుకు రావడము జరిగింది. 10 మంది అలా చొచ్చుకు వచ్చి కాల్పులు సాగించి తీరా మన జవాన్లు ఎదుర్కొనేసరికి పరారీ అయ్యారు.

సియాల్‌కోట రంగములో, సుచేత్‌గఢ్ ప్రాంతములో, చాలాచోటవద్ద కూడా 27వ తేదీన పాకిస్తానీ సైనికులతో సంఘర్షణలు జరిగాయి. కిరన్, టిట్వాల్, మెధార్, పూంచ్, నౌషెరా రంగాల 28న పాక్ సేనల కాల్పులు సాగాయి. ఉరి, రూంగర్, కౌరియన్, బలవిందర్ వంతెన ప్రాంతాలలో శత్రువులు బలపడేందుకు కాపాత్రయ పడుతూనే ఉన్నారని వార్తలు అందుతున్నాయి.

అక్టోబరు 28న రాంగఢ్‌కు అగ్నేయంగా బాసోట వద్ద పాక్ సైనికులు కాల్పులు జరిపారు. బిలాస్‌పూర్ ప్రాంతంలో అక్టోబరు 27న రెండు పాకిస్తానీవిమానాలు మన ప్రాంతంపై ఎగిరాయి.

సిక్కిం-టిబెట్ సరిహద్దులో 27వ తేదీన 10-12మంది చైనా సైనికులు నలులావద్ద మన భూభాగంలోకి 100 గజాలు చొచ్చుకువచ్చి మన జవాన్లు కాల్పులు ప్రారంభించగా ఉపసంహరించుకున్నారు.

నేపాల్ రాజు అల్జీర్సు వెళ్ళరు

కాట్మాండ్, అక్టో 29

నేపాల్ రాజు మహేంద్ర ఆరోగ్యం అంత బాగాలేదని అందువల్ల అల్జీర్సులో జరిగే ఆసియా ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సమావేశములో పాల్గొనరని నిన్న ఇచ్చట అధికారికముగా ప్రకటించబడింది. నేపాల్ ఆఫ్రికా ఆసియారాజ్యాల మహాసభలో పాల్గొనగలదు-అందులో సందేహమేమీ లేదు. అదే ఏస్థాయిలో పాల్గొనాలనేది ఇంకా నిర్ణయం కాలేదు-గత ఐదు రోజుల నుండి నేపాల్ రాజు ఆరోగ్యం బాగాలేదు-అతని వైద్యుడు కనీసం వారం రోజులు విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చారు.

హైదరాబాదునుండి ఉర్దూలో కూడా ప్రాంతీయ వార్తలు

కేంద్ర సలహా సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29

ఆలిండియా రేడియో ఉర్దూ కార్యక్రమ సలహా సంఘము తొలి సమావేశము నేడిక్కడ జరిగి హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రమునుండి ఉర్దూలో ప్రాంతీయ వార్తలు ప్రసారముచేయాలని నిర్ణయించబడింది. సమాచార ప్రసార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

ఉర్దూ వార్తల్ని ఇంకా ఎక్కువ కేంద్రాలను దృష్టిలో పెట్టుకొని అవకాశాలు పరిశీలించాలని కూడా తలపెట్టబడింది.

ఎక్కువ సాగు చేయాలని మైసూరు రైతులకు శ్రీ నిజలింగప్ప తెలివిడి

రాయచూరు, అక్టో 29

తుంగభద్ర రిజర్వాయరునుండి వెడిన పంటకాల్వల ద్వారా రాయచూరు జిల్లాలోని 1987 జూన్ నాటికి సాగుకు నీరందుతాయని ఇప్పుడు సాగవుతున్న 8.5 లక్షల ఎకరాలకు అదనపు ఇప్పుడు 5.5 లక్షల ఎకరాలు సాగుకువస్తాయని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఇక్కడ చెప్పారు-

ఆయన తుంగభద్ర ఆయకట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ రైతులు తుంగభద్రనీరు వాడుకొని అధికంగా పండించాల్సిందిగా చెబుతున్నారు-తుంగభద్రనీరు కావలసిన మైసూరు రైతుల అవసరాలుతీర్చినాకే ఆంధ్రకు నీటివ్వడం సాధ్యపడుతుందని ఆయన తమతల్లో చెప్పారు-

తుంగభద్ర నీటిపారుదలపథకము నిమిత్తము శ్రీ నిజలింగప్ప రేపు రాత్రికి బెంగుళూరు చేరుతారు-

---

ఖైదీలచే దేశ రక్షణ నిధికి రు. 1599 సమర్పణ

హైదరాబాద్, అక్టోబరు 29

హైదరాబాదు సెంట్రల్ జైలులోని ఖైదీలు దేశరక్షణ నిధికి 1599 రూపాయలు జైలు సిబ్బంది ద్వారా ఇచ్చారు.

గవర్నర్ సతీమణి శ్రీమతి ఇందిరా చవ్వన్ నిన్న జైలును సందర్శించినప్పుడు, వీరి ధనాన్ని సమర్పించారు.

విశాఖపట్నం జైళ్ల శాఖ డిప్టీ డి. శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

ఉర్దూ వార్తల్ని ఇంకా ఎక్కువ కేంద్రాలను దృష్టిలో పెట్టి అవకాశాలు పరిశీలించాలని కూడా తలపెట్టబడింది.

ఖైదీలు పాల్గొని టూరిస్టు అకాశాన్ని ప్రదర్శించారు.

10 వ సంయుక్త వారం

విజయా వారి
సి.ఐ.డి
డైరెక్షన్: చాణక్య
(తెలుగు)
శా॥ ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి, రమణారెడ్డి, హేమలత మిక్కిలినేని, మీనాకుమారి.

సాగర్
హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్
విద్యానగర్
రోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

మార్కండేయ — రమేష్
వరంగల్ — కరీంనగర్

నాగేశ్వర్ - కొత్తగూడెం
—విజయ రిలీజ్

దీపక్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 5-30, 9-00

4 వ సంయుక్త వారం
ప్రేమించుటకు ఇష్టపడని బాలికను ఒప్పించుటకు పది పాఠములు నేర్చుకోండి.
ఫిల్మాలయా వారి:
'ఆవో ప్యార్ కరేం'
(ఈస్టుమన్‌కలర్‌లో కొంతభాగం యూరోపులో తీయబడినది)

శా॥ జాయ్‌ముఖర్జీ, సైరాబాను
శ్యామ్‌చటర్జీ, రాజేంద్రనాథ్, మాధవి, మెరిలిన్, సూతన పటుడు సంజయ్, బ్రిజ్‌మోహన్, మహేంద్రనాథ్ జయంత్ షా.
దర్శకత్వం: ఆర్. కె. నయ్యర్
సంగీతం: ఉషాఖన్నా
జమ్‌ఖుడ్ — మినర్వా
హైదరాబాద్ — సికింద్రాబాద్
రోజు 3ఆటలు: 3-15, 6-15, 9-30
మరియు మోహన్ - బారంగాబాద్
ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

బాంధవ విశ్వావసు సం॥
కార్తిక శుద్ధ షష్ఠి
రా 10-18 పూర్వాషాఢ రా 12-17
ఉ వ 8-22 మొ: 10-8 వరకు
[శాలివాహనశకము: 8-8-1887]
30-10-1965 శనివారం

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

30 అక్టోబరు 1965 శనివారం

ప్రధాన మంత్రి ఉద్ఘాటన

—o—

చర్చలకు, సంప్రదింపులకు భారతదేశం యెప్పుడూ అభ్యంతరాన్ని తెలుపలేదని, ఒకవేళ భద్రతామండలి యుద్ధవిరమణ, సేనల ఉపసంహరణలకు సంబంధించిన సమస్యలనే గనుక చర్చించినచో భారతదేశం చర్చలకు కూర్చొనగలదని, యుద్ధ విరమణ, సేనల ఉపసంహరణలకు సంబంధించిన విషయాలను మాత్రమే చర్చించినచో భారత విదేశాంగ మంత్రి భద్రతా మండలి సమావేశములో పాల్గొనగలరని మొన్న జయపూర్‌లో జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుచు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి స్పష్టీకరించినారు. కాని కాశ్మీరు మీద చర్చలు అనుమతించబడినచో మనము భద్రతామండలి సమావేశములో పాల్గొనడానికి సిద్ధంగా లేమనిగూడ జయపూర్ బహిరంగసభలో ప్రధాన మంత్రి ఉద్ఘాటించినారు. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి చేసిన యీ ఉద్ఘాటన భారత ప్రజల మనోగత అభిప్రాయాన్ని సూటిగా మరు పాళ్లు ప్రతిధ్వనించుచున్నది.

ఇప్పటికే కాశ్మీరును గురించి అనవసరమైన చర్చలు ప్రతిమించిపోయినవి. భద్రతామండలిని అసహ్యమైన, అసభ్యమైన చర్చావేదికగా, చేపలబజారుగా తయారుచేయడానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జరుపుచున్న నీచమైన ప్రయత్నాలను అగ్రరాజ్యాలుగా పరిగణింపబడుచున్న దేశాలు అరికట్టలేకపోయినప్పుడు భారతదేశము భద్రతా మండలి చర్చలలో పాల్గొని ప్రయోజనములేదు. ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చెప్పినట్లు భారతదేశము వంటి గొప్పదేశము ఫుట్‌బాల్ తిట్లను తిట్లతోగాక శక్తితో, ఆయుధాలతోనే యెదుర్కొనగలదు; ఫుట్‌బాలె మనము గూడ అతనీచమైన స్థాయికి దిగవలసిన అవసరము లేదు. జమ్మూ కాశ్మీరు రాష్ట్రము మొదటి నుండి భారత అంతర్భాగమే; యికముందు గూడా భారత అంతర్భాగముగా ఉండగలదు; యీ విషయాన్ని జయపూర్ సభలో మన ప్రధాన మంత్రి అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పేరుపెట్టి ప్రత్యేకముగా గుర్తుచేసినారు.

యుద్ధము ద్వారా కాశ్మీరును కబళించగలనని పాకిస్తాన్ అనుకొన్నచో అది భ్రమపడుచున్నదని, పాకిస్తాన్ గనుక చాంబ్ సెక్టరునుండి వెనుకకు వెళ్ళకపోయినచో భారతదేశము లాహోర్ సెక్టరునుండి వెనుకకు రాదని ప్రధాన మంత్రి మరొకసారి హెచ్చరించినారు భారత, పాకిస్తాన్‌ల సంఘర్షణలో వ్రేలుపెట్టడానికి కమ్యూనిస్టు చైనా ప్రయత్నించగూడదని, ఒకవేళ చైనా జోక్యము కలుగచేసుకొన్నచో భారత దేశము తన స్వశక్తులతో పోరాడడమేగాక యెక్కడి నుండి వీలైతే అక్కడినుండి సహాయము పొందగలదని అప్పుడు అంతర్జాతీయమైన పరిణామాలు కలుగగలవని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి చైనాను హెచ్చరించినారు. అయితే చైనాకుగాని పాకిస్తాన్‌కుగాని అంత సులభముగా యుద్ధోన్మాదము తగ్గగలదను సూచనలు కనుపించడములేదు. అందుచేత మన ప్రధాన మంత్రి ఉద్బోధించినట్లు భారతదేశపు సమగ్రతను సార్వభౌమాధికారాన్ని పరిరక్షించడానికి మనము అత్యధికంగా శ్రమించి సర్వసన్నాహాలను తొలిసారిగా చేయవలసియుండును.

దేశ రక్షణలో పబ్లిక్ రంగం సంస్థల ప్రముఖ పాత్ర

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 29

భారత రక్షణ కృషిని అవసరమైన రంగాలలోనే పబ్లిక్ రంగపు సంస్థలలో చాలా భాగం వెలయింపబడినవి. అందుచేత పబ్లిక్ రంగంలోని సంస్థల నిర్వాహకుల మీద ప్రస్తుత పరిస్థితుల మూలముగా ప్రత్యేక బాధ్యత ఉందని కేంద్ర కార్మిక, ఉద్యోగకల్పనాశాఖల మంత్రి శ్రీ డి సంజీవయ్య ఉద్ఘాటించారు.

పబ్లిక్ రంగంలోని సంస్థల అధికారుల చతుర్థ సమావేశం వద్ద కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్పనాశాఖలమంత్రి ప్రసంగించారు. ప్రస్తుత అత్యవసర సమయంలో సమ్మెలకు అంతరాయం కలుగకుండానూ, ఉత్పత్తులు యథాతథముగా కొనసాగేట్టుగానూ కార్మికులు ప్రత్యేకంగా క్రమశిక్షణలోనూ విధి నిర్వహణలో శ్రద్ధాభక్తులతోనూ పని చేశారని మంత్రి ప్రశంసించారు. కార్మికులు ఈ విధంగా సహకరించడంతో పబ్లిక్ రంగంలోని సంస్థల నిర్వాహకులకు ప్రత్యేక బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. అందుచేత భారత ఆర్థిక వ్యవస్థకు అతి ప్రధానమైన ఈ రంగంలో వీరు తమ బాధ్యతలను ఉత్పత్తులకు అంతరాయం కలుగకుండా వుండేట్టుగా కడు జాగ్రత్తగా నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు.

నగర నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల యూనియను

హైదరాబాదు, అక్టోబరు 28

నాన్‌గజెటెడ్ ఆఫీసర్ల కేంద్రీయ యూనియన్ హైదరాబాద్ నగర విభాగపు సర్వసభ్య సమావేశము యూనియన్ అవరణములో ఈనెల 26 వ జరిగి శ్రీ యస్. యస్. ఎ. భాగ్యనిమల్‌హాక్‌ను యూనియన్ అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

ఎన్నుకోబడ్డ వివరాలు సభ్యులు:- శ్రీయుతులు బి. శంకరదాస్ ఉపాధ్యక్షుడు, సి. జోషి కార్యదర్శి, కాలిన్‌వస్, మహ్మద్‌రహమత్ ఆఫీసు సంయుక్త కార్యదర్శులు, ఎమ్ బి, హమీద్‌ఖాన్ అర్గనైజింగ్ కార్యదర్శి నరసింగరావు కోశాధికారి.

రక్షణ సరఫరాశాఖ పతికి అప్పగింత

రక్షణమంత్రాంగంలో కొత్త విభాగం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 29

రక్షణ మంత్రాంగంలో రక్షణ సరఫరా శాఖను ప్రధాని ఏర్పరచిన శాఖను శ్రీ సైఫుద్దీన్ సోజ్ పతికి అప్పగించారు శ్రీ పతి సోం వ్యవహారాల ఉపమంత్రిగా ఉన్నారే ఈ శాఖను నిర్వహిస్తారు. అత్యయిక పరిస్థితిదృష్ట్యా ఈ కొత్తశాఖ ఏర్పరచబడింది. న్యాయ మరియు హింసాత్మక భద్రతా శాఖలో స్టేట్ మంత్రిగా ఆర్. ఎం. హజార్‌నివాస్ నియమింపబడినారు. ఇంతవరకూ శ్రీ హజార్ నివాస్ నిర్వహిస్తూ వచ్చిన పాంస్కృతిక వ్యవహారాలశాఖ ఇతరులకు అప్పగింపబడుతుంది.

సికింద్రాబాద్ మహిళా సంఘ సమావేశం

సికింద్రాబాదు, అక్టోబరు 29

సికింద్రాబాదు మహిళా సంఘము ప్రత్యేక సర్వసభ్య సమావేశం అక్టోబరు 31 ఆదివారం ఉదయం 10గంటలకు తిరా క్లబ్‌లో జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్ ఐ ఎస్. ప్రధాన అతిథిగా పాల్గొంటారు.

కాశ్మీరు వివాదంలో భారత దేశాన్ని బలపరచండి

అరబ్బు రాజ్యాలకు భారత ముస్లిం నాయకుల విజ్ఞప్తి

కొత్తఢిల్లీ అక్టోబరు 29

కాశ్మీరు వివాదంలో భారత దేశపు వాదాన్ని బలపరచుమని పదముగ్గురు ముస్లిం నాయకులు అరబ్బు దేశాలకు విజ్ఞప్తి చేశారు. వీరు తయారు చేసిన సంయుక్త విజ్ఞాపనా పత్రం భారత దేశంలోని అరబ్బురాయబార కార్యాలయాల ద్వారా అన్ని అరబ్బు దేశాలకు పంపబడింది.

ఈ విజ్ఞాపనను చేసిన వారిలో ఢిల్లీ మేయరు నూరుద్దీన్ అహమద్, ఢిల్లీ రాష్ట్రశాంతిసంఘాధ్యక్షులు ముస్తఫా అహమ్మద్, పార్లమెంటు సభ్యులు బి. హెచ్. జిడి ఉన్నారు.

ఆఫ్రికా-ఆసియా దేశాల మిత్ర సంబంధాలను ఛేదించుచున్న దురుద్దేశంతో బ్రిటన్ సామ్రాజ్య వాదం కాశ్మీరు సమస్యను సృష్టించింది. పదిన్‌లోనూ ఇతర అరబ్బు దేశాలలోనూ బ్రిటన్ చేస్తున్న కుట్రలే దాని దుష్టబుద్ధికి నిదర్శనమని ముస్లిం నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ సామ్రాజ్య వాదాన్ని బలపరుచుతూ, ఆసియా- ఆఫ్రికా దేశాలమీద సామ్రాజ్య వాదులపట్టును మరింత పటిష్టం చేయుటకు తోడ్పడుతున్నారని దానికి ప్రతిఫలముగా పాకిస్తాన్ కాశ్మీరును కబళించ ఉబలాట పడుతున్నదని వీరు వివరించారు.

భద్రతా సమితిలో ఫుట్బాల్ అశ్లీల పదజాల ప్రయోగం

నిరసిస్తూ యునైటెడ్ నేషన్స్ ఫెడరేషన్ తీర్మానం

కొత్తఢిల్లీ, అక్టోబరు 29

భద్రతా సమితి సమావేశములో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అశ్లీల పదజాలాన్ని వాడినందుకు తమ నిరాశాన్ని వ్యక్తపరుస్తూ యునైటెడ్ నేషన్స్ ఫెడరేషన్ వారు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఫుట్బాల్ వాడిన అశ్లీల పదజాలం భద్రతా సమితి గౌరవాన్ని కించపరుస్తున్నాయని తెలుపుతూ ఈ సంఘము వారు విశ్వరాజ్యసమితి కార్యదర్శి ఉథాంటుకూ, భద్రతా సమితి అధ్యక్షునికీ టెలిగ్రాం ద్వారా తెలియజేశారు.

విశ్వరాజ్యసమితి గౌరవ ప్రతిష్ఠల మీద జరుగుతున్న ఇట్టి దాడులను ఖండించినదిగా అన్ని రాజ్యాల ప్రజలకూ, అన్ని ప్రభుత్వాల అధినేతలకూ, భద్రతా సమితికి విజ్ఞప్తి చేశారు.

అన్ని ప్రభుత్వాలకూ, సమితిలో సభ్యులకూ ఈ విషయమై లేఖలు వ్రాయాలని కూడా ఈ సంఘము కార్యవర్గం తీర్మానించింది.

మధ్య తూర్పుజావాలో 178 మంది పోరుల వధ

జకార్తా, అక్టోబరు 29

యుద్ధ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటింపబడిన మధ్యజావాలో గత ఆరు రోజుల్లో దాదాపు 50 మంది చంపబడినారట. వీరంతా ముస్లింలేనని సైనిక అధికారులు తెలుపుతున్నారు. సైన్యముతో కలిసి గన్‌కన్‌వద్ద కమ్యూనిస్టులు తలపడగా పడుగురు కాల్చి చంపబడినారు.

ఈనెల మొదటి తేదీనుండి ఇప్పటి వరకు మధ్య మరియు తూర్పుజావాల్లో కమ్యూనిస్టులు 178 మంది పోరుల చంపారని సైన్యం విడుదల చేసిన ఒక పత్రంలో తెలుపబడింది.

ఆఫ్రికా-ఆసియా మహాసభ ప్రతినిధుల సమావేశం పాయిదా

అల్జీర్సు, అక్టోబరు 29

ఆఫ్రికా, ఆసియా ప్రతినిధి వర్గ వాయకుల సమావేశం శనివారానికి వాయిదావేయబడింది. భారతశాఖమానము ప్రకారం శనివారం సాయంత్రము 4-30 గంటలకు జరుగుతుందని అధికార ప్రకటన తెలుపబడింది.

విదేశాంగమంత్రులు రాకపోవటం చేత, ప్రతినిధివర్గ నాయకులు అనధికార సమావేశాన్ని జరిపారు

కృత్రిమారణ్యంలోకి జులాజికల్ పార్కులో పెద్దపులి విడుదల

హైదరాబాదు, అక్టోబరు 29

300 ఎకరాల స్థలములో పెద్దపులులతో ఇంకా విస్తరణ ప్రణాళికలతో నిర్వహించబడుతున్న నెహ్రూ జూలాజికల్ పార్కునందునున్న సాయంత్రము రాష్ట్రపశుసంవర్ధకశాఖామంత్రి శ్రీ చెంచు రామానాయుడు పూర్తిగా ఎదిగిన పెద్దపులిని దాని పిల్లలనికయు నిర్మించబడిన 45 అడుగుల వెడల్పు కృత్రిమారణ్యంలోకి విడిచిపెట్టారు. పేర్కొనుటకు ఈ పులి ఇప్పుడు అతి సమీపముగా దర్శనీయమౌతుంది.

లేవీపద్ధతి విపరీత పరిణామాలకు దారి తీస్తుంది

రాష్ట్ర యస్.యస్.పి కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 29

ఇప్పటికే రాష్ట్రంలో గందరగోళముగా ఉన్న పరిస్థితులను ప్రభుత్వము వారు ఆహార ధాన్యముల విషయమై జారీచేసిన లెవీ పద్ధతి ఉత్తరువులు మరింత గందరగోళము చేయగలవని ఆంధ్ర ప్రదేశ్ యస్.యస్.పి. కార్యదర్శి శ్రీ టి. కె.ఆర్. శర్మ ఒక ప్రకటనలో వెల్లడిచేశారు.

రైతు అవసరముల సరిపుచ్చుకొన్న తదుపరి అదనముగా మిగిలిన ధాన్యమును సేకరించుట ఒకటేరు, కాని రైతు అవసరములకే చాలని పరిస్థితులలో వారిని నిర్బంధించి ప్రభుత్వ నిర్ణయ నిర్బంధించి ప్రభుత్వ నిర్ణయనిబంధనల ప్రకారం ధాన్యసేకరణ చేయడము విపరీతముగా యుండునని ఆయన అన్నారు. ఈ పద్ధతి పరమాత్మకము న్యాయబద్ధముగా లేదని, దీని నవలంబించిన చిన్నరైతులు చాల ఇబ్బందులు పాలై వారిలో తీవ్రఅసంతృప్తి ఏర్పడి ప్రభుత్వముయెడల వారికి వైముఖ్యత ఏర్పడునని ఆయన విశదీకరించారు.

ఇదిగాక జంటగోదావరి జిల్లాలను, కృష్ణాజిల్లాను ఈ పద్ధతినుండి మినహాయించి, రైతులకు ప్రభుత్వ మన కు మధ్యధాన్య సేకరణకు మిల్లుయజమానులను ఏర్పాటుచేయడంలో ప్రభుత్వమునకు మిల్లుయజమానులయెడల గల పాక్షికత్వం తేటతెల్ల మవుతున్నదని కూడా ఆయన వెల్లడిచేశారు.

లెవీ పద్ధతిపై ప్రభుత్వ ఉత్తర్వులు రెవిన్యూ ఉద్యోగులకు అపరిమిత అధికారమును చలాయించు శక్తి నిచ్చుచున్నవి. ఈఉద్యోగులు ఈ శక్తులను స్వార్థపాటి రైతుల యెడల చలాయించగలరేగాని శక్తివంతులైన మేటి రైతుల ఎడల వీరు నిర్వీర్యులవడమే కాక వారికి అనుకూలముగా కూడా నడుచుకొంటారు కాబట్టి దీని పరిణామము వ్యవసాయదారులను నిర్బంధముక్తకు లోనుచేయడమేకాక అహారోత్పత్తికి కుంటుపడ గలదని ఆయన అన్నారు

—x

ఆసియా ఆఫ్రికాదేశాల మహాసభ

ఉథాంట్ హాజరుకారని అధికారప్రతినిధి వివరణ

విశ్వరాజ్యసమితి, అక్టోబరు 29

ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభ జరగడంఆలస్యం తటస్థించితే, దానికి విశ్వరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ హాజరుకారని సమితి అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభకు రమ్మని ఉథాంటుకు అల్జీరియా ప్రభుత్వం ఆహ్వానం పంపినదనీ, కాని, వీరు 29వ జనవరి అనే తేదీ సమావేశపు ఏర్పాట్లలో నిమగ్నమై ఉంటారుగనుక వెళ్ళలేనని అధికార ప్రతినిధి వివరించారు.

కొట్టుచేతగానివాడు చేసేది తిట్లే

ఫుట్బాల్ చేస్తున్నది ఇదేనని పంజాబ్ ముఖ్యమంత్రి

కురుక్షేత్ర, అక్టోబర్ 29

భారతదేశంలో ఇటీవల తెచ్చుకున్న యుద్ధంలో పాకిస్తాన్ తన ఆయుధసంపత్తిని పట్టాన్ టాంకులను పోగొట్టుకొన్నందున భద్రతా మండలిలో దాని విదేశాంగమంత్రి ఫుట్బాల్ భారతదేశాన్ని సిగ్గుమాలిన విధంగా దూషిస్తూ భాషాసంయమనం ప్రదర్శిస్తున్నాడని పంజాబ్ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ పేర్కొన్నారు.

సభ్యదేశాల ప్రతినిధులముందు ఫుట్బాల్ చేసిన తుచ్ఛమైన ప్రసంగం పాకిస్తాన్ స్థాయి ఎట్టిదో ప్రదర్శిస్తున్నదన్నారు వీరు. మాటలలో భారతదేశంపై అతను వెళ్ళలోసుకుంటున్న అక్కసువల్ల భారతసైన్యం చేతుల్లో పాకిస్తాన్ ఎంత ఘోరమైన దెబ్బతిన్నదో వ్యక్తమవుతున్నదన్నారు వీరు

ఎల్లారెడ్డి ఉన్నత పాఠశాల రక్షణనిధి విరాళం

ఎల్లారెడ్డి, అక్టోబరు 29

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల పరముగా జాతీయ రక్షణ నిధికి రూ. 116 53 విరాళముగా ప్రధాని శ్రీ లాల్ బహాదురుశాస్త్రికి పంపబడినది.

లాహోర్, స్పితీ లోయలపై డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, అక్టోబరు 29

"లాహోర్, స్పితీ" అన్న పేరుతో ఫిల్మ్స్ విభాగము తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రము నేడు దేశవ్యాప్తంగా విడుదలౌతుంది.

ఈస్టుమన్ రంగులో తయారైన ఈ డాక్యుమెంటరీ చిత్రంలో ఈరెండు లోయలలోని ప్రకృతి శోభ, అచ్చటి ప్రజల జీవిత విశేషాలు మొదలైనవి చూపారు అచ్చటి ప్రజలు అనుసరించే పద్ధతులు, వారి నృత్యాలు, పండుగలు మొదలైన విశేషాలు కూడా యీ చిత్రంలో చూడవచ్చును.

భారత వార్తా చిత్రం

ఈవారపు వార్తా చిత్రంలో భేమ్ కరన్ రంగంలో న్యూఢిల్లీలో దౌత్య కార్యాలయాల శాలూకు సైనిక అధికారుల పర్యటన, అగ్రప్రాంతాలలోని విశేషాలు, యుద్ధ విరమణరేఖ వెంట జవాన్ల నిర్విరామ కావలా, స్వల్ప కాలంలో హాజీపీర్ కనుమలో రోడ్డు నిర్మాణం, మొదలైన విశేషాలను చూపించారు. ఈ వార్తా చిత్రము నేడు దేశమంతటా విడుదలౌతుంది.

బొంబాయి, బెంగుళూరులో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి పర్యటన, జాతీయ సమైక్యతా దినోత్సవాలు, దేశంలో వివిధ భాగాల నుంచి జవాన్లకు కానుకలు, బరోడాకు సమీపంలోయలివద్ద తృతీయ చమురు శుద్ధి కర్మాగారాన్ని పబ్లిక్ రంగంలో యేర్పాటు చేయడము, హైదరాబాద్‌లో వైమానిక దళ వీడ్కోలు విందాలు, చిన్న తరహా పరిశ్రమల విషయాల దర్యాప్తు సంఘ నివేదిక సమర్పణ మొదలైన దృశ్యాలనుకూడా ఈ చిత్రంలో చూడవచ్చు. కీడల విభాగంలో భారత వైమానిక దళ క్రీడాకారుల కలకత్తాలో ఫుట్‌బాల్ ఫైనలు పోటీలు (తిరిగి ఆడిన ఆట) చూపించారు.

తుంగభద్ర నీటిసరఫరాపై పాత పాట

మైసూరు పబ్లిక్ వర్కు మంత్రి వివరణ

హైదరాబాదు, అక్టోబరు 29

మొదట తుంగభద్ర అయకట్టు భూముల అవసరాలు తీరినతర్వాతనే కాలువ ప్రదేశాలకు తుంగభద్ర నీరు ఇవ్వడం ఆలోచనకు వస్తుందని మైసూరుపబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న ఢిల్లీ నుండి బెంగుళూరు వెళుతూ ఇక్కడ ఆగిన సందర్భంగా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. తుంగభద్ర ప్రాంతపు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి అవసరాల అంచనా కై ప్రస్తుతం మైసూరుముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన ఢిల్లీలో పర్యటిస్తున్నారని ఆంధ్రప్రాంతంలోని రెండోపంటకు తుంగభద్రా నీటిసరఫరా వ్యవహారం కేంద్రప్రాహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ప్లానింగ్ కమీషన్, పట్టుడు శ్రీ హనుమంతయ్య, ఆంధ్ర మైసూరు మంత్రులు అక్టోబరు 31 న బెంగుళూరులో సమావేశమైనప్పుడు పరిశీలనకు వస్తుందనీ శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

వానలు లేక తుంగభద్ర రిజర్వాయర్‌లో కూడా కిందటేడు ఉన్నంత నీరు ఈయేడు లేదంటూ శ్రీ పాటిల్ కిందటేడు ఆనీటితో మైసూరులో 40 వేల ఎకరాలు పంటకు తేలిందాయని అన్నారు. తుంగభద్ర అయకట్టు విస్తరణకై దివిజనల్ కమీషనర్ హోదాగల ఒక అధికారిని నియమించామని కూడా ఆయన చెప్పారు.

తుంగభద్ర - కరావతి ప్రాజెక్టులమీద కలిపితే హైదరాబాద్-కర్నాటక ప్రాంతంలోని కొన్ని లిఫ్టు ఇరిగేషన్ పథకాలకు విద్యుదీకరణ సాధ్యపడుతుందని ఆయన ప్రస్తావించారు. ఇప్పుడు కరావతి ప్రాజెక్టులోని 10 యూనిట్లలో రెండు పని చేస్తున్నాయి; మూడోది పనిచేయడమేదని పారంభిస్తుంది. వాటిలో ఎ. పి. సి. వారు, మూల్టేడీలోని మొటుకర్మాగారాలు పెట్టబోతున్నట్లు 10 లక్షల టన్నుల సిమెంటు తిటి సంతృప్తి కానున్నట్లుకూడా శ్రీ వీరేంద్ర పాటిల్ పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లో 30 పరిశీలకులు సోవియట్ సహాయం

రావల్పిండి, అక్టోబర్ 29

పాకిస్తాన్‌లో 17 మంది సోవియట్ నిపుణులబృందం ప్రస్తుతం పర్యటిస్తున్నది. ఈబృందం పాకిస్తాన్‌లోని ముప్పది భారీపరిశ్రమలు మరియు ప్రాజెక్టులపరిశీలిస్తున్నదనివినిర్మాణానికై సోవియటుసహాయం లభించగలదని తెలుస్తున్నది. పాకిస్తాన్ లో ఉక్కు కర్మాగార స్థాపన, రోడ్లు బిడ్జిలు, రేవులు, నౌకామార్గాల అభివృద్ధి, రవాణాకు ఉపయోగపడే భారీ కాల్వలు, రైలుదారులు, విద్యుచ్ఛక్తి వ్యవసాయపరిశ్రమలకు పాకిస్తాన్ సోవియటు సహాయాన్ని అర్థిస్తున్నది.

పాకిస్తానుకు అమెరికా ఆయుధ సహాయంలోని ఆంతర్యం

భారత దేశాన్ని బెదరించి, సైనిక కూటమిలో చేర్చుకొనుటకేనని రష్యా వ్యాఖ్యాత వివరణ

మాస్కో, అక్టోబరు 29

ప్రముఖ సోవియటు పత్రిక "లిటరేచర్నాయ గజెటా" అన్న పత్రికలో ఎస్.మికోయాన్ వ్యాసం ఒకటి ప్రచురించబడింది తన సైనిక కూటమిలో భారత దేశం చేరేట్లు బెదిరించేయుటకే, అమెరికా పాకిస్తానుకు ఆయుధాలిచ్చినదని ఈ వ్యాసములో మికోయాను వ్రాశారు.

ఈ వ్యాసకర్త రష్యా అధ్యక్షుడు అనాస్తాస్ మికోయాను కుమారుడు.

పాకిస్తానుకు ఆయుధాలిస్తే ఈరంగములోని దేశాల బలాలు తారుమారవుతాయని, ఈ విధంగా భారతదేశాన్ని సైనికకూటమిలోనికి లాగవచ్చునని అమెరికా భావించినట్లు వీరు ఉదహరించారు.

అప్పటిఅధ్యక్షులు, అనెన్‌హోవర్ భారత దేశానికి ఆయుధాలు ఇస్తామన్నా నిరాకరించి, కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ అమెరికా ప్రయత్నాన్ని వమ్ముచేశారని వ్యాసకర్త వివరించారు.

తిరుపతి కొండపైకి ఆర్.టి.సి బస్సులు

దేవస్థానం అనుమతి నిరాకరణ

తిరుపతి అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ నడుపుతున్న తిరుపతిరూటు బస్సులు నేరుగా కొండమీదికి వెళ్ళనివ్వాలన్న అభ్యర్థనను తిరుపతిదేవస్థానం నిరాకరించింది.

ఈ బస్సులు కొండల మీదగల హెయిర్‌పిన్ వంపులతో నడుపబడడం కష్టతరమనీ ఇంకా, అనేక సాంకేతిక కారణాలు ఈ నిరాకరణకు మూలమనీ దేవస్థానం అధికారులు తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ ప్రాచుర్యం తగ్గుదల

కలకత్తా, అక్టోబరు 29

రాజ్‌షాహి, తూర్పుదినాజ్‌పూర్, రంగపూర్, బాగురా, పబ్నా జిల్లాలలోని ప్రజలలో పాక్ నియంత అయూబ్‌ఖాన్ పట్ల వ్యతిరేకత తీవ్రతరమగుచున్నదని బాబూర్ ఘాట్ నుంచి వార్తలు వచ్చినట్లుగా దైనిక భానుమతి అన్న పత్రిక ఈరోజు సంచికలో ప్రచురించింది. పొలాలలోనూ, ఫ్యాక్టరీలలోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలలలోనూ, న్యాయస్థానాలలోనూ, బజార్లలోనూ ఎక్కడచూచినా అయూబ్‌ఖాన్ వ్యతిరేక వ్యాఖ్యలే వినవస్తున్నాయట.

తూర్పుపాకిస్తాన్ అంతటా అయూబ్‌ఖాన్ దమనవిధాన వీర విహారం చేస్తున్నదని కరీగంజ్ నుంచి వచ్చిన వార్తల వల్ల తెలుస్తోంది. హిందువులలో ప్రముఖులందరూ జైళ్ళలో మగ్గిస్తున్నారు. కొందరిని గృహ నిర్బంధములో వుంచారు.

ఈనెల 22వఅక్కడి ప్రభుత్వ యాజమాన్యాన ఏర్పాటుచేసిన "భారత విధ్వంసకఉద్యమం" కిశోర్‌గంజ్, కోమిల్లా, నౌఖాలీ జిల్లాలలో కొనసాగనేలేదనీ అక్కడి ముస్లిం యువకులు ఆ పూర్వమాన్ని వ్యతిరేకించి "హిందూ ముస్లిం భాయ్‌భాయ్"; 'అయూబ్ సైనిక నియంతృత్వాన్ని నశిస్తే'; 'భారత పాకిస్తాన్‌ల మైత్రి వర్ధిల్లాలి'; 'అయూబ్ వలసత్వాన్ని ప్రాణాలున్నంతవరకు వ్యతిరేకిస్తాం'; అన్న నినాదాలుగల పోస్టర్లను రోడ్ల పక్కగల గోడలకంటించారు శ్రీహట్టా, హబీగంజ్, బహ్మీరా, దురాన్‌గంజ్, శ్రీమంగల్ మొదలయినచోట్లగల ముస్లిమ్‌లు తమ ఇండ్లలోని అయూబ్‌ఖాన్ ఫొటోలన్నింటిని తీసివేశారు కొలది రోజుల క్రిందటే శ్రీహట్టాలోని ముస్లిం యువకులు అయూబ్‌ఖాన్ ఫొటోను నగర వీధిలో పట్టపగలు తగులబెట్టారు.

ఆజాద్ కాశ్మీర్ పాకిస్తాన్ రేడియో ప్రసారాలను, వార్తలను, యెవరూ వినకుండా పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కట్టుదిట్టాలుచేశారు ఆలిండియా రేడియో వార్తలను, కార్యక్రమాలను వినకూడదని లోగడే నిషేధించారు.

శ్రీహట్టా జిల్లాలోని కొంతమంది అభ్యుదయ ముస్లిం కార్యకర్తలను పాకిస్తాన్ భద్రతా చట్టంకింద అరెస్టు చేశారు యుద్ధ నిధికి విరాళాలివ్వవద్దని ప్రజలకు బోధించారని అయూబ్ ఫుట్బాల్ కంపెనీ భారతదేశంపై సాగిస్తున్న కుట్రను వ్యతిరేకించారని వారిపై ఆరోపణలు చేయబడ్డాయి.

మధ్య జావాలో యుద్ధ పరిస్థితి

జకార్తా, అక్టోబరు 29.

మధ్య జావాలో యుద్ధ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటింపబడింది. కమ్యూనిస్టులు పొరుల మూక ఉమ్మడిగా వధిస్తున్నారని ఇండోనీషియా సైనికవర్గాలు తెలుపుతున్నట్లు జకార్తా రేడియో ప్రకటించింది.

మధ్యజావాలోని పట్టణాలు సురాకార్తా, సెమారాంగ్‌లలోకమ్యూనిస్టుల హింసాచర్యలు పెరిగినందున రాత్రి కర్ఫ్యూ విధించబడినదట. కమ్యూనిస్టులు మరియు ఈ ప్రాంతపు ముస్లిముల మధ్య పోరాటము జరుగుతున్నదట.

పాగ్‌లో భారత ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి

ప్రాగ్, అక్టోబరు 29

భారత ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి చెకస్లోవేకియా స్టేట్ బ్యాంకు డైరెక్టరు డాక్టర్ బర్ట్కార్ ఫాల్‌ను కలుసుకుని సంప్రదింపులు జరిపారు. తర్వాత ప్రా

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్ ఉపయోగించండి

దివాన్‌దేవిడి వద్ద వేలం అమ్మకం

రేపే ఆదివారం ఉ॥ 10-0 గం॥

సాలార్‌జంగ్ ఎస్టేట్ రిసీవర్-కమ్-కమీషనర్ ద్వారా హైకోర్టు ఉత్తర్వు ప్రకారం మరియు పిటిషనర్ వారి మూసివేయబడిన షాపు మరియు బ్యాంకు యొక్క కొయ్య మరియు స్టీల్ ఫర్నిచర్, గ్రాడిజన్, సిద్దేశ్వర్ యొక్క పెద్ద బరువు సేవులు, గ్రాడెక్ స్టీల్ అలమరా, ఆల్ విన్స్ స్టీల్ ఆఫీసు టేబుల్, ఆఫీసుకుర్చీలు, ఇతర కొయ్యఫర్నిచర్, శాకరీ, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, అనేకరకముల గృహోపయోగకరమైన వస్తువులు. పనికివచ్చే సామగ్రి, చెక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, అనేక రకముల నిర్మాణపు వస్తువులు నేడే శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్-2 (ఆం. ప్ర.)
ఫోన్: 44111.

ప్రకటన

నిజామాబాదు జిల్లా జడ్జిగారి కోర్టులో

O. P. No. 40 of 1965

1. గోగినేని సూర్యమోహన్, తండ్రి గోపాలకృష్ణయ్య, వయస్సు 28 సం॥లు, వృత్తి వ్యాపారము నివాసము కామారెడ్డి. — పిటిషనరు
1. గోగినేని వెంకటరత్నమ్మ, భర్త గోపాలకృష్ణయ్య, వయస్సు 40 సం॥లు, నివాసము కామారెడ్డి.
2. గోగినేని రమేష్‌బాబు తండ్రి గోపాలకృష్ణయ్య, వయస్సు 21 సం॥లు, విద్యార్థి. నివాసము కామారెడ్డి.
3. జాయింటు రిజిస్ట్రారు కో-ఆపరేటివ్ సొసైటీస్, (లిక్విడేటరు) 3-6-170 హైదర్‌గూడ, హైదరాబాదు — రెస్పాండెంట్స్

విషయము: సర్టిఫికేషన్ సర్టిఫికెట్‌ను గురించి.

శ్రీ. గోగినేని గోపాలకృష్ణయ్యగార్కి మూడవ రెస్పాండెంటువద్ద నుండి రావలసిన అప్పులను గురించి సర్టిఫికేషను సర్టిఫికెట్ పొందేందుకు పిటిషనర్ పెట్టుకున్న పై పిటిషను విచారణకొరకు 6-12-65 కు కోర్టువారిచే వాయిదా వేయబడినది. కాన ఎవరైనా ఆక్షేపణలు చేయదలచినవారు సదరు తేదీన ఉదయం 11 గంటలకు స్వయముగాగాని వకీలుద్వారాగాని సదరు కోర్టులో హాజరై వారి ఆక్షేపణలను తెలుపుకొనవలెయెడల వారి పరోక్షమందు పిటిషను విచారించబడి తీర్మానింపబడునని తెలుసుకొనేది.

నిజామాబాదు 27-10-65 } వి. సూర్యనారాయణ, పిటిషనరు తరపు ప్లీడరు

ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్-7

నెం: 12320/84/64/ADM III తేది 18-10-65

ప్రకటన నెం: 26/1965

దిగువ నిబంధనల తృప్తిపరచుచు, తెలంగాణ ప్రాంతములో నివాసము గల అభ్యర్థులనుండి యూనివర్సిటీ సర్వీసు అప్పర్ డివిజన్ గుమస్తాల పదవులకు రిజిస్ట్రేషన్ రుసుము రు. 2/- లతో అభ్యర్థుల స్వహస్తాలతో నిర్ణీతఫారములో దరఖాస్తులు 8-11-65 లోపు రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీకి అందేలా పంపవలెను. పిలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో వ్రాతపరీక్ష మరియు ఇంటర్‌వ్యూకు హాజరుకావలెను.

విద్యాయోగ్యతలు :- ఎల్. టి. వి. గా రెండు సంవత్సరముల అనుభవం లేక యూనివర్సిటీ గవర్నమెంట్ లేక ఖానిగవర్నమెంట్ సంస్థలలో పనియైన మినిస్టీరియల్ పదవిలో గుర్తించిన యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ అయి వుండవలెను.

కోరబడినవి :- ప్రభుత్వ కార్యాలయములో అకౌంట్స్ అనుభవం.

వయస్సు :- 30 సం॥ లోపు.

వేతనపు స్కేలు :- రు. 125-5-155-7½-200 మరియు నిబంధనల ప్రకారం వర్తించే అలవెన్సులు యివ్వబడును.

నోటు :- 1 ఉద్యోగములో వున్నవారు తమ దరఖాస్తులను అధికారుల ద్వారా పంపించవలెను.
2. దరఖాస్తులపైన గెజిటెడ్ ఆఫీసర్‌చే రూఢిపరచుట్టి, విద్యాయోగ్యతలు, నివాసము అనుభవపు కాపీలు జతపరుచవలెను.
3. నియామకమయిన వారు యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కంట్రిబ్యూషన్ సౌకర్యానికి అర్హులు
4. అవసరమైన సూచనలతో దరఖాస్తు ఫారములు మరియు పూర్తి వివరములు మేనేజర్ డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లికేషన్స్ & యూనివర్సిటీ, సెల్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్-7 (ఆంధ్ర) నుండి రు 1/- చెల్లించిన వ్యక్తిగతంగాను లేక రిజిస్ట్రార్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్-7 పేర మనీయార్డరు లేక అన్‌క్లెయిమ్డ్ పోస్టల్ ఆర్డరు పంపి పొందవచ్చును.

(సం.) రిజిస్ట్రార్

3వ వారం
ప్రేక్షకుల కోర్కెపై ఒకవారం పొడిగించబడినది.
మీరు తప్పక చూడవలసిన చిత్రం
ప్యారిస్ షాంపేన్
(ఈస్ట్‌మన్ కలర్ సెస్కోప్)
(పసిపిల్లలకు మాత్రమే)
ప్యాలెస్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
అద్భుత ఆకర్షణ
లారెల్ అండ్ హార్డీ షార్ట్స్ 5 రీళ్లు
-ప్రిమియర్ ఫిల్మ్ ఎక్స్ఛేంజి (మద్రాస్-2) విడుదల

తూప్రాన్ గ్రామంలో జాతీయ సమైక్యత దినోత్సవం

దేశ రక్షణకు విద్యార్థుల "దీక్ష"

మెదక్, అక్టోబరు 29

మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామములో 20 అక్టోబరు నాడు జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో ఉదయము 10 గంటలకు జాతీయ సమైక్యతా దినోత్సవము జరిగినది.

స్కూలు బ్యాండు వాద్యముతో గ్రామములో విద్యార్థులు, పౌరులు ఊరేగింపుగా బయలుదేరి దేశరక్షణకు ప్రజలు సంసిద్ధము కావాలని ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి జిందాబాద్ అని నినాదాలు చేసుకుంటూ గ్రామ ప్రదక్షణము చేసిరి ఈ ఊరేగింపులో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు పాల్గొనిరి.

తరువాత హైస్కూలువద్ద ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ ఎ. భీమశంకర శాస్త్రి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సభా ప్రారంభములో "వందే మాతరం" ప్రార్థన ఆలాపించబడినది. జాతీయ సమైక్యత గురించి ప్రధాన ఉపాధ్యాయులు దీక్షా పత్రము చదవగా సభలో అందరు పఠనజేసి దీక్ష తీసుకొనిరి.

సభలో సర్వోదయ ఆర్గనైజర్ శ్రీ ఎం సూర్యారావు జిల్లా మద్య నిషేధ మండలి అధ్యక్షులు శ్రీ పి. గోపాల్ రెడ్డిగారలు మాట్లాడుతూ, కాశ్మీర్ విషయంలో భారత-పాకిస్తానుకు జరిగిన పోరాటము వివరించుతూ దేశరక్షణకు ప్రజలంతా సిద్ధం కావాలని, అత్యవసర పరిస్థితులలో ప్రజల బాధ్యత. గ్రామాలలో శాంతిస్థాపనకు గాంధీజీ సిద్ధాంతాలు ఆచరణలో పెట్టాలని, గ్రామ ప్రజలు సమైక్యతతో ప్రజలు అధికోత్పత్తికృషి చేయాలని, సామాన్య ప్రజల జీవనోపాధికి మద్యనిషేధ ప్రచారము గావించాలని ప్రబోధించిరి సభలో "జాగరూ-జాగనివము" అని విద్యార్థులు శపథము చేసిరి. విద్యార్థులు శ్రీ టి బాలయ్య, శ్రీజి. విఠల్, విద్యార్థినులు కుమారి ఎం. వినోద, సరస్వతి, సువర్ణత జాతీయ గీతములు పాడిరి. అధ్యక్షుల వందన సమర్పణతో సభ ముగిసినది. ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, శ్రీ రామచంద్రరావు బృందం విద్యార్థులు ఉత్సవములో పాల్గొనిరి.

కరీంనగర్ డివిజన్ బ్లాక్ డెవలపుమెంటు ఆఫీసర్ల సమావేశం

కరీంనగర్ అక్టోబరు 29

కరీంనగర్ డివిజన్ త్రైమాసిక బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ల సమావేశము ఈ మధ్య కరీంనగర్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు కార్యాలయమునందు జరుపబడెను. కరీంనగర్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ నరసింహారెడ్డి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు గత త్రైమాసకాలంలో నిర్వహించిన కార్యక్రమాభివృద్ధిని సమీక్షించి వారి వారికి ప్రతి త్రైమాసకాలమునకు లక్ష్యముగా నిర్ణయించబడిన కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించుటకు వారు ఇంకా ఎక్కువ కృషి చెయ్యాలని సూచించారు.

వారి వారి నియమిత కార్యక్రమాలను నిర్వహించుటలో ఇబ్బందులేమైనా వారు ఎదుర్కొనిన అట్టి బాధలు ఆయనకు నివేదించిన వాటిని పరిష్కరించుటకు కాను వాటికి సహకరించగలనని రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వ్యక్తపరిచారు.

పంచాయతీ సమితుల వసూలు విషయము ముత్పటిస్తూ ఈ వసూళ్ళకు పంచాయతీ విస్తరణఉద్యోగిని బాధ్యునిజెయ్యాలని అతనుపతినెలలో రెండు మూడు గ్రామములు పన్ను వసూళ్ళు పూర్తిచెయ్యాలని అతనికి ఆదేశించాలని బ్లాకు డెవలెపుమెంటు ఆఫీసర్లకు ఆయన సూచించారు

తూర్పు పాకిస్తానాలో భూదానోద్యమం

హైదరాబాదు, అక్టోబరు 29

శ్రీరంకసజనకుమార్ దత్తు, ఆయనసతీమణి, శ్రీకవితాదత్తు తూర్పుపాకిస్తాన్‌లో ఇప్పటివరకు .... 1,600 మైళ్ళదూరం పాదయాత్ర కావించారు. 186 బీఘాల భూమి, 25 బావులు దాన రూపంలో వారికి లభించాయి. ఆయా గ్రామాల మీదలకు అవి పంపిణీ కూడా చేయబడ్డాయి. భూదానోద్యమము తూర్పు పాకిస్తానులో సత్ఫలితాలను కలిగించగలదని ఆశా అశిస్తున్నారు.

--

తంగెళపల్లిలో మావేళం

తంగెళపల్లి, అక్టో 29

ఇటీవల కరీంనగరం జిల్లా లోకల్ బైరిటీ అథారిటీ చెయిర్మెన్ శ్రీ టి. వెంకటరామారావు సిరిసిల్ల తాలూకా తంగెళపల్లి వచ్చిన సందర్భము సత్కారసమాజ గ్రంథాలయ అభిమానులు సమావేశమయినారు, సారస్వత జ్యోతి మిత మండలి కార్యక్రమాలను గూర్చి వివరించారు.

ప్రపంచ బాలలకు యునిసెఫ్ అమోఘ సేవలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఐక్యరాజ్యసమితిఆనుబంధసంస్థలలో ఒకటిఅగు యునిసెఫ్ (శిశు సంక్షేమ సంస్థ)కు ఈయేటి (1965) నోబెల్ శాంతిబహుమానంలభించింది. ఈ సంస్థ యేర్పడిన దాది ప్రపంచ బాలలకు అమోఘంగా సేవచేస్తున్నది.

నార్వే పార్లమెంటు నోబెల్ బహుమానాల ఉపసంఘం వారు సోమవారం నాడు ఓస్లోలో ఈయేటినోబెల్ శాంతి బహుమానం ఈ సంస్థకు ఇస్తున్నట్టు ప్రకటించారు

1946 డిసెంబరు 11న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ్యులు ఏకగ్రీవముగా అమోదించిన ఒక తీర్మానం వరంగా ఈ సంస్థ ఏర్పడినప్పటినుంచి గత సంవత్సరంవరకు వర్ధమాన దేశాల బాలల సంక్షేమం నిమిత్తం 49 కోట్ల డాలర్లు కేటాయించినట్లు గత సంవత్సరములో నివేదించారు. మొదట ఈ సంస్థను యు. ఎన్. అంతర్జాతీయ బాలల అవసరనిధిఅనేవారు 1950లో, సర్వప్రతినిధి సభవారు దీనిపేరు మార్చారు. నిరంతరాయంగా బాలల సంక్షేమ కార్యక్రమాలు ఈ సంస్థ నిర్వహించే అవకాశం కలిగి చటానికి ఈ నూర్పుచేశారు

ఈ యునిసెఫ్ సంస్థ బాలల మానసిక, సాంఘిక శారీరక అభివృద్ధిలక్ష్యం పనిచేస్తున్నది. వ్యాధుల అరుపు, పుష్టికర ఆహారం, కుటుంబ, వృత్తి సంబంధమయిన సహాయం, సహజవ్యాధులవల్ల అవిటి వారయిన బాలలకు సేవలు వంటివి ఈ సంస్థ కార్యక్రమాలలో ఉన్నాయి. వర్ధమాన దేశాలకు దాదాపు 80 కోట్ల మంది బాలలకు ఉపకరమయిన సహాయ, సేవలు అవసరమని అంచనా.

ఈ సంస్థ తన కార్యక్రమాలపాల నిర్వహణకు స్వచ్ఛందవిరాళాలమీద ఆధారపడుతుంది. దీనికి 80 మంది సభ్యులతో కూడిన నిర్వాహక మండలి ఉన్నది. ఏటా పదిమంది సభ్యులను సమితిఆర్థిక సాంఘిక సంఘమువారు ఎన్నుకొంటుంటారు.

యునిసెఫ్ వ్యవహారాలను సమితి ప్రధాన కార్యాలయంలో ఉండే డైరెక్టరు నిర్వహిస్తుంటారు. గ్రీస్‌లో అమెరికా మాజీ రాయబారి హెన్రీ ఆర్. లెబూజీ ప్రస్తుతం ఈ సంస్థ డైరెక్టరు ప్రపంచం వివిధ ప్రాంతాలలో 82 శాఖా కార్యాలయాలు ఈ సంస్థకు ఉన్నాయి.

ఈ సంస్థకు అన్ని దేశాలకంటే యెక్కువగా విరాళాలు ఇచ్చేది అమెరికా. 1962, 1963, 1964 సంవత్సరాలలో ఈ సంస్థకు వచ్చిన మొత్తం విరాళాలలో 40 శాతం అమెరికా యిచ్చింది. ఆ మూడేళ్ళలో ఏటా అమెరికా దాదాపు 120 లక్షలడాలర్ల లెక్కను విరాళాలిచ్చింది. 1965లో కూడా అమెరికా యింత మొత్తం ఇస్తుందని భావిస్తున్నారు.

యునిసెఫ్ సంస్థకు అమెరికన్ పౌరులు పలువురుకూడా వ్యక్తిగతంగా విరాళాలిస్తున్నారు. ఏటా అమెరికాలో హాలోవీన్ అనే బాలల ఉత్సవములో బాలలు ఇంటింటికి వెళ్ళి చందాలు వసూలుచేసుకొచ్చి యునిసెఫ్‌కు పంపుతారు.

ఇంకాయునిసెఫు అభినందనకర్హులు కొనటం ద్వారా- 1963లో 180 లక్షలూ, 1964లో 170 లక్షలూ కొన్నారు కూడా. ఈసంస్థకు తోడ్పడుతుంటారు

నోబెలు శాంతిబహుమానం అంటే ఒక స్వర్ణ పతకంతో పాటు 51 788 డాలర్ల (2,60,248 రూ యలు) రొక్కం ఇస్తారు ఈ బహుమానం యింతవరకు 52 మంది వ్యక్తులకు, 8 సంస్థలకూ లభించింది. 1964 శాంతి బహుమానం అమెరికన్ పౌరహక్కుల ఉద్యమ నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్‌కి ఇచ్చారు.

1893లో మరణించిన స్వీడన్ పారిశ్రామికవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ ఏర్పాటుచేసిన యీ బహుమానం ఏటా ఇస్తుంటారు. గడచిన సంవత్సరములో మానవజాతికి ప్రయోజన కరమయిన సేవలు చేసినవారికి యీ బహుమానం యివ్వాలని దానికర్తనిర్ణయించాడు-

—....

పార్లమెంటు శీతాకాల సమావేశం

18కొత్తబిల్లులు చర్చకురావచ్చు

న్యూఢిల్లీ, అక్టో 29

వచ్చే పార్లమెంటు సమావేశంలో 18 కొత్త బిల్లులు చర్చించ బడగలవని అనుకుంటున్నారు ఈ సమావేశము నవంబరు 8 బుధవారం నాడు న్యూఢిల్లీలో ప్రారంభమౌతుంది.

ఈ సమావేశంలో లోక్‌సభ క్రిందట సమావేశంలో మిగిలిపోయిన 15 బిల్లులను చర్చిస్తుంది. వీటిలో నాలుగు బిల్లులను రాజ్యసభ ఇంతకు ముందు ఆమోదించింది.

రాజ్యసభ క్రిందటి సమావేశములో మిగిలిపోయిన ఐదు బిల్లులను చర్చిస్తుంది. 1964 సంవత్సరపు జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ బిల్లు వీటిలో ఒకటి. ఈబిల్లును ఉభయసభల సంయుక్త సంఘానికి పంపుతారు.

హైదరాబాద్-ఎ

ఆదివారం అక్టోబర్ 31

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి కిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీతం: 7-30 అమరవాణి, 7-45 జ్యోత్స్నా పథేయ: ఖయాల్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 మరాటీ శ్రోతలకు, 9-00 బంగ్లా కేలియే, 9-30 కన్నడ శ్రోతలకు, 10 సి.ఆర్. వ్యాప్: హిందూస్థానీగాత్రం, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సంగీత్, 2-10 ఉ-వా, 2-30 బాలవినోదం, 3-00 రాకుమారి చందాల నాటిక, రచన: డా॥ వి. వి. రామనాథం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె, 6-00 అం-వా, 6-05 విజయవాడవలె, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష 7-30 సమస్యాపూరణం, 7-45 రాష్ట్రవిశాల వేదిక, 8 00 ఆంగ్లంలో చర్చాగోష్ఠి, 8-15 ఈనాటపు పాట, 8-30 నగర వాణి నగర శ్రోతలకు, 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ వి వలె, 9-45 శాస్త్రీధార్, నాటిక, (హిందీ), 10-15 సంస్థానాల విలీనీకరణ ప్రసంగము, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89 42 మీ (3355 కిలోసై)
(హైదరాబాదుమాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 నేతి శ్రీరామశర్మ, పి కుప్పుస్వామి: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42 02 మీ. (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 వాద్యసంగీతం, 2-30 హైదరాబాద్ ఎవలె, 4-00 ప్రసారసమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 చిత్రసీమ, 8-15 హైదరాబాదు ఎ వలె, 9.15 ఆంగ్లములో, 9-30 శ్రీ మెల్విల్లెడిమెల్లో, 'అపోస్టల్ ఆఫ్ రియాలిటీ' అను ఆంగ్ల రూపకమునకు తెలుగు, 9-50 టి. ఆర్. మహాలింగం: వేణువు, 10-15 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి, 7-30 అమరవాణి, 7-45 సుబద్ధ సంగీత్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బొమ్మరిల్లు, 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చావలి కృష్ణమూర్తి, 1-00 రంగవల్లి, (హైదరాబాదునుండి కిలే), 1-30అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 హైదరాబాద్ వి వలె, 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 తుక్కుమణి, సర్దార్ పటేల్ బుర్రకథ, 6-00 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, (హైదరాబాద్ నుండి కిలే), 6-30 వ్యావసాయిక విషయాలు, (హైదరాబాదు నుండి కిలే). 7-00 తె-వా, 7-15 దీక్ష, (హైదరాబాద్ నుండి కిలే), 7-30 పరస వినోది ని. 7-45 రాష్ట్ర విశాల వేదిక (హైదరాబాదు నుండి కిలే). 8-00 ఆంగ్లంలో 8-15 గోటువాద్యం: నిలయ విద్యార్థి, 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతము, 9-30 సర్దార్ పటేల్ పైరూపకము, 10-00 చావలి కృష్ణమూర్తి, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

కె.ఎల్. రావు పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 29

కేంద్రవిద్యుచ్ఛక్తి, నీటి పారుదల మంత్రి డా॥ కె ఎల్ రావు నవంబరు 1వ తేదీ మధ్యాహ్నం 2 గం.కు కారులో నాగార్జునసాగర్ నుంచి హైదరాబాదుకు విచ్చేస్తారు. ఆదేరోజు సాయంకాలము 3-50 గంటలకు విమానములో ఢిల్లీకి బయలుదేరుతారు.

మధ్యప్రదేశ్‌లో విద్యుత్ సప్లయి తగ్గింపు

భోపాల్, అక్టో 29

చంబల్ విద్యుత్ కేంద్రం నుండి ప్రస్తుతం ఇంటి అవసరాలకు సప్లయి చేయబడుతున్న విద్యుత్‌లో నవంబరు 1వ తేదీనుండి సగం మాత్రమే సప్లయి చేయాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది.

ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పత్రికలవారికి చెప్పారు.

గాంధీసాగర్ రిజర్వాయరులో నీరు తక్కువగా ఉండటంచేత ఉన్నతాధికారి కమిటీ పరిశీలనలు జరిపి ఇంటి అవసరాలకు సరఫరాచేసే విద్యుత్‌లో కూడ కొట్టుమని సలహా ఇచ్చింది.

ఇప్పుడే పరిశ్రమలకు సప్లయి చేసే విద్యుత్ తగ్గించబడిందని. ఇక యేమాత్రం తగ్గించినా పారిశ్రామికోత్పత్తులు దెబ్బతింటాయన్న ఉద్దేశ్యంతో ఇంటి అవసరాలకు సరఫరా అయే విద్యుత్‌ను తగ్గించ నిశ్చయించామని మంత్రి వివరించారు.

ఇందోరు, భోపాల్, గ్వాలియర్ డివిజన్‌లలో చంబల్ విద్యుత్‌ను వాడుకొంటున్నపరిశ్రమలకు సప్లయిఅయ్యే విద్యుత్‌ను నూరింట 30 వంతులు తగ్గించారు.

నేడే చూడండి
హన్నా డిలక్స్ ప్రెజెంట్స్:
'ఖాకాన్'

దర్శకత్వం: అస్సి
సంగీతం: ఎస్. దత్త
తా॥ పృథ్వీరాజ్, దారాసింగ్, ముమ్మాజ్, భగవాన్, ప్రపంచ ప్రఖ్యాత అరుగురు మల్లులు.
యాకుత్ మహల్
హైదరాబాద్
తాజ్‌మహల్
మల్లేపల్లి, హైదరాబాద్
షీష్‌మహల్
అమీర్‌పేట
నేడు, రేపు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30
సుభాష్-ముషీరాబాద్
ఉ॥ 10-30, 3-30, 6-30, 9-30
మనోహర్-సికింద్రాబాద్
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

నేటి రాత్రి
హైదరాబాద్ నగరమంతా ఉర్రూతలూగించినది అన్ని ఆటలు ప్రేక్షకులచే నిండిపోవుచున్నవి.
ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్
(టెక్నికలర్ - ఫాన్‌స్కోప్)
(O. S. S. 117)
(పసిపిల్లలకు మాత్రమే)

తా॥ పైర్ ఎంటెలి, కెర్వెన్ మాథ్యూస్, రాబర్టు హోసెన్.
నౌరంగ్-హైదరాబాద్
నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

"కిక్కిరిసిన ప్రేక్షకులు" "అద్భుతంగా పొగడబడుచున్నది"
శ్రావ్యమైన సంగీతం, మనోహరమైన నృత్యములతో నిండిన ఆకర్షణీయ చిత్రం
రంగమ్స్ మహత్తర సాంఘిక గాథ:
ఆకాష్‌దీప్

దర్శకత్వం: ఫణి మజుందార్
సంగీతం: చిత్రగుప్త
లిరిక్స్: మజ్రూ
తా॥ అశోక్‌కుమార్, నంద, ధర్మేంద్ర, నిమ్మి, అచలాసచ్‌దేవ్, శోభాఖోటె, మహమూద్.
దిల్‌షాద్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ ఆషా కాచిగూడ, హైదరాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.
—దిల్‌షాద్ రిలీజ్

25వ వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు
తా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన.
ప్రభాత్-హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి
హైదరాబాద్ మూవీస్ వారి:
* కీలుబొమ్మలు *
రీగల్ టాకీస్- ఖైరతాబాద్, హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
—వాణి రిలీజ్

14వ సంయుక్త వారం
బి. ఆర్. ఫిల్మ్స్
మహోజ్వల చిత్రం:
వక్త
(ఈస్ట్‌మన్ కలర్)

బసంత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-45
లిబర్టీ- నాందేడ్ సింధ్- లాతూర్
— మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్

6వ సంయుక్త వారం
ఆలయ ఫిల్మ్స్:
* వీలునామా *

తా॥ జగ్గయ్య, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, గీతాంజలి, పద్మనాభం, బాలయ్య.
నిర్మాతలు: ఎం. కె. రెడ్డి, టి. వి. రెడ్డి
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
అశోక్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు లక్ష్మి- వరంగల్
—వాణి రిలీజ్

బంగారు బాండ్లు కొనాలని ప్రధాని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 29

ప్రజలు బంగారుబాండ్లను కొనాలని ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి నేడు విజ్ఞప్తి చేశారు. దేశసరిహద్దులరక్షణకు మన జవాన్లు తమరక్తాన్ని ధారపోయడానికి సిద్ధంగా ఉండగా ప్రజలు రక్షణ నిధిని పెంపొందించడానికి బంగారు బాండ్లను కొనడానికి ఎక్కువ ఉత్సాహంతో ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా మహిళలు బంగారు బాండ్లు కొనడాన్ని చొరవతీసుకోవాలని కోరారు.

దులీప్ ట్రాఫీ సెమీ ఫైనల్స్

దక్షిణమండలం జట్టు

హైదరాబాదు, అక్టోబర్ 29

ఇక్కడ ఫతేమైదాన్ స్టేడియంలో రేపు ప్రారంభం కానున్న దులీప్ ట్రాఫీ క్రికెట్ టోర్నమెంటు సెమీ ఫయినల్స్ మ్యాచ్‌లో పాల్గొననున్న దక్షిణమండలం జట్టులో పాల్గొనే వారి పేర్లను యిక్కడ ప్రకటించారు. ఇటీవల బెంగుళూరులో క్వార్టర్ ఫయినల్ మ్యాచ్‌లో పాల్గొన్నజట్టులో రెండు మార్పులుచేసి ఇప్పుడు జట్టును స్థిరీకరించారు దక్షిణ మండలం జట్టు ఈవిధంగా వుంటుంది.

ఎం. ఎల్. జయసింహ (కెప్టెన్), పటౌడి నవాబు, అబ్బాస్ అలీబేగ్, పి. కె. పెరియప్ప, వి. కె. సుందరన్, వి. సుబ్రహ్మణ్యం, యస్. వెంకట రాఘవన్ వి. యస్. చంద్రశేఖర్, సి. కె. భాస్కరన్. ఏ. జి. కృపాల్ సింగ్, (మహేంద్ర కుమార్ స్థానే) ఏ. జి. మిల్కాసింగ్ (వసన స్థానే) 12వ ఆటగాడు డి. శామత్.

పి. టి. సి. వాలీబాల్ టోర్నమెంటు

ఇక్కడ జరిగిన పీపుల్స్ టుటోరియల్ కాలేజి వాలీబాల్ టోర్నమెంటు కడపటి పోటీలో ఏ. ఓ. సి. సెంటర్ జట్టు విక్టరీ ప్లేగ్రౌండు జట్టును 15-7, 15-8, 15-12 స్కోరుతో ఓడించింది.

రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ బహుమతులు అందజేశారు. శ్రీ అహమద్ మొహియొద్దీన్ వందన సమర్పణ చేశారు.

అంతర్విశ్వ విద్యాలయ దక్షిణ మండలం టేబిల్ టెన్నిస్

ఉస్మానియా విజయం

ఇక్కడ ఎగ్జిబిషన్ క్లబ్‌లో జరిగిన అంతర్విశ్వ విద్యాలయ దక్షిణ మండలం టేబిల్ టెన్నిస్ టోర్నమెంటు సెమీ ఫయినల్సులో ఉస్మానియా విశ్వ విద్యాలయం జట్టు కేరళను ఓడించి ఫయినల్సుకు చేరుకున్నది. ఈ పోటీ ఫలితాలు ఇలా వున్నాయి.

ఒక సింగిల్స్ మ్యాచ్‌లో రాందిర్ రెడ్డి (ఉస్మానియా) రాజకుమార్ (కేరళ)ను 21-13, 21-18 స్కోరుతో ఓడించగా మరోసింగిల్స్ పోటీలో ఏ. వి. మోహన్‌రావు (ఉస్మానియా) కృష్ణమూర్తి (కేరళ)పై 16-21, 21-12, 21-15 స్కోరుతో విజయం పొందాడు. డబుల్స్ మ్యాచ్‌లో కూడా ఈ ఉస్మానియా ఆటగాళ్ళే కేరళ ఆటగాళ్లను 21-13, 21-12 స్కోరుతో ఓడించారు. ఫయినల్సులో ఉస్మానియా జట్టు బెంగుళూరుజట్టుతో పోటీచేస్తుంది. వీరు మద్రాసునుఓడించి ఫయినల్సుకు చేరుకోవడం జరిగింది.

ఉస్మానియా ఫుట్‌బాల్ జట్టు తిరుపతిలో జరుగుతున్న అంతర్విశ్వవిద్యాలయ దక్షిణమండలం ఫుట్‌బాల్ టోర్నమెంటులో పాల్గొంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుకు హైదరాబాదు సాయంకళాశాల విద్యార్థి జనీత్ సారథ్యం వహిస్తున్నాడు. ఉస్మానియా జట్టులో ఇంకా ఈక్రింద పేర్కొన్న ఆటగాళ్లు పాల్గొంటున్నారు: మక్బూల్ అహమద్, అజీముల్లా, ఉస్మాన్, హసీబ్, అబూద్ కాజిమీ సయీమ్, వెంకట్ కుమార్ దేవేంద్ర, జేమ్స్, సాల్లా, ఛాంద్ కాహర్, మహదేవన్, కరామతుల్లా.

డి. సి. ఎం. ఫుట్‌బాల్ టోర్నమెంటు

రాష్ట్ర పోలీసు జట్టుకు విజయం

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ఇక్కడ జరిగిన కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్లాత్‌మిల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెమీ ఫయినల్స్ మొదటి లెగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు ఢిల్లీ బలమైన తూర్పుబెంగాల్ జట్టుపై 2-0 స్కోరుతో అద్భుతవిజయం సాధించింది. ఈ ఉభయజట్లకు మధ్య రెండవ లెగ్ మ్యాచ్ శుక్రవారమువాడు జరుగుతుంది. లోగడ జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కలకత్తాకు చెందిన మొహమ్మడన్ స్పోర్టింగు జట్టును 2-0 స్కోరుతో ఓడించడం జరిగింది.

నగరంలో ఫుట్‌బాల్ టెస్టు

వచ్చేనెలలో ఇండియాలో పర్యటించనున్న రష్యా ఫుట్‌బాల్ జట్టు హైదరాబాదు నగరములో ఒక టెస్టు మ్యాచ్ ఆడనున్నదని తెలుస్తున్నది.

భారత-సోవియట్ దేశాల సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమం క్రింద నవంబరు 19వ తేదీన భారతదేశానికి విచ్చేస్తున్న సోవియట్ రష్యా ఫుట్‌బాల్ జట్టు యిక్కడ పాలుగుపాల్గొంటుంది. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాదు, మద్రాసులలో ఆయిదు టెస్టు మ్యాచులలోనూ, మరో తొమ్మిది ఎగ్జిబిషను మ్యాచులలోనూ రష్యా ఫుట్‌బాల్ జట్టు పాల్గొంటుంది.

రాష్ట్ర బాల్ బాడ్మింటన్ పోటీలు

గుడివాడ అక్టోబర్ 29

పురుషులు, మహిళలు, బాలుర నిమిత్తం ఆంధ్ర రాష్ట్ర వదరొండవ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు డిసెంబరు మొదటి వారంలో మచిలీపట్నంలో జరుగుతాయి. యీ చాంపియన్ షిప్స్‌లో పాల్గొనే ఆటగాళ్ళనుంచి జాతీయ టోర్నమెంటుకు జట్టును ఎన్నిక చేస్తారు.

అంతర పాఠశాలల క్రికెట్

ఉత్తర పంజాబుకు ఉపమండలం విడుదు

జలంధర్, అక్టోబర్ 29

ఇక్కడ ముగిసిన ఉత్తర మండలం అంతరపాఠశాలల క్రికెట్ టోర్నమెంటు కడపటి మ్యాచ్‌లో ఉత్తర పంజాబుజట్టు మొదటి ఇన్నింగ్సు స్కోరు ఆధిక్యాన్ని పురస్కరించుకొని దక్షిణ పంజాబుజట్టుపై గెలుపు సాధించింది.

తుదిస్కోరు వివరాలు: ఉత్తర పంజాబు: మొదటి ఇన్నింగ్సు: 208 రెండవ ఇన్నింగ్సు: 219 (9 వికెట్ల నష్టానికి డిక్లేర్ చేయగా). దక్షిణ పంజాబు: మొదటి ఇన్నింగ్సు: 98, రెండవ ఇన్నింగ్సు: 119 (6 వికెట్ల నష్టానికి).

దక్షిణ రైల్వేకు హుసేన్ కప్

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ఇక్కడ దక్షిణరైల్వే, ఇంటర్‌గల్ కోచ్ ఫ్యాక్టరీ జట్లకు మధ్య రెండవ పర్యాయం జరిగిన ఎం. యు. సి. ఫుట్‌బాల్ టోర్నమెంటు చివరి పోటీలో మొదట పేర్కొన్న జట్టు 3-0 స్కోరుతో ఘనవిజయం సాధించింది. గత సంవత్సరం యీ రెండు జట్లు ఈ టోర్నమెంటులో సంయుక్తంగా గెలుపొందటం జరిగింది.

హోంశాఖ కార్యదర్శి భార్య శ్రీమతి వెంకటేశన్ విజేతలకు హుసేన్ షీల్డ్ ప్రదానం అందజేశారు. శ్రీ వి. వెంకటేశన్ అధ్యక్షత వహించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. సుబ్బుస్వామి తిథులకు స్వాగతం చెప్పారు.

వెస్టిండీస్ పర్యటన విరమణ

ఈ సంవత్సరం శీతాకాలములో వెస్టిండీస్ క్రికెట్ జట్టు భారత దేశములో పర్యటించడానికి వీలుపడదని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ కంట్రోలు బోర్డుకు తెలియజేసింది.

అయితే 1966-67వ సంవత్సరంలో స్వల్పకాలిక పర్యటన చేపట్టడానికి తాము సిద్ధంగా వున్నామని కూడా వారు తెలియారు. వెస్టిండీస్ బోర్డు కార్యదర్శినుంచి తమకు ఈ మేరకు కేబుల్ అందినట్లు భారతబోర్డు కార్యదర్శి శ్రీ యస్. శ్రీరామన్ నిన్న ఇక్కడ వివరించారు.

ఆసియా బ్యాడ్మింటను ఛాంపియను షిప్

లక్నో, అక్టోబరు 29

ఇక్కడ కొత్తగా నిర్మించిన బాడ్మింటన్ హాలులో ఈనెల 31వ తేదీనుంచి నవంబరు 14వ తేదీ వరకు ప్రథమ ఆసియా బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయి. వీటిలో ఎనిమిది ఆసియా దేశాలు పాల్గొంటున్నాయి. ఈ టోర్నమెంటు కమిటీ అధ్యక్షుడయిన ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త చాంపియన్ షిప్స్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన అల్బిన్స్ మైదానములో జరిగిన సభలో కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డికి కార్మికులు 2.07 లక్షల రక్షణ నిధి సమర్పించిన సభ దృశ్యము.

స్వయం పోషకత్వ లక్ష్యంతో శ్రమించాలి

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో డా॥ కె.ఎల్. రావు అభిభాషణ

వరంగల్, అక్టోబరు 29

శాస్త్రీయ సాంకేతిక నైపుణ్యాన్ని దేశసముద్ధరణకు వినియోగించి విదేశీ సహాయాలమీద ఆధారపడని స్వయం పోషక భారత దేశాన్ని అవతరించ జేయాలని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డా॥ కె. ఎల్. రావు ఇక్కడ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సంఘసమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

1920లో ఇండియా, రష్యాలు రెండూ విద్యుచ్ఛక్తి రంగములో ఒకే తీరున ఉన్నాయి. కాని ఈ పాడు రష్యా ప్రస్తుతం పెల్లి విద్యుదుత్పత్తిలో ద్వితీయ స్థానం ఆక్రమించుకుంది. భారతదేశం ఇంకా పోటు లెక్కపెట్టుకుంటున్నది జాతుద్ధరణ కృషిలో రష్యాను చూసి స్ఫూర్తితో మనమూ కృషిచేయాలని అయన ప్రస్తావించారు విద్యుచ్ఛక్తి పథకాలకై విదేశీయం ఆశలు దిగుమతిమీద ఆధారపడడము కూడా కొంతఆటంకముగా ఉందంటూ డా॥ రావు ధోరణం - యుక్తియం లక్ష్య విద్యుదుత్పాదనకు వాడతోనా మన అన్నిరకాల పద్ధతులను వినియోగించాలనీ అన్నారు.

వీరోచితంగా పోరాడి జాతికి విజయముసాధించిన జవాన్లకు జాయన అభినందించారు.

కాలేజి విద్యార్థులు, అధ్యాపకులు కలిసి రక్షణ నిధికై డా॥ కె.ఎల్. రావుకు రు. 10 వేలు అందజేశారు.

శ్రీరంగం బహిరంగ సభ

గత మంగళవారంనాడు వరంగల్‌లో బహిరంగ సమావేశములో ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా చైనా సామ్రాజ్యవాద విస్తరణ ధోరణిని అరికట్టేందుకు రష్యాతో పాటు అన్ని ప్రపంచ శాంతి కాముక ప్రజాస్వామ్య దేశాలూ కలిసి బలగసంఘటనగా రూపొందాలని కోరారు. భారత ప్రజాస్వామ్యం పట్ల విద్వేషతప్ప మరేవిధంగానూ వీరత్వం లేని పాకిస్తాన్ చైనాలతో కుమ్మక్కు కావడాన్నికూడా ప్రపంచ ప్రజాస్వామ్య శక్తులు నిరోధించ గలగాలన్నారు.

చరిత్రాత్మకమైనవిజయం సాధించిన సైన్యాన్ని అయన ప్రశంసించారు.

రాష్ట్రీయ దివాళాల చట్టం

హైదరాబాదు, అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసన సభలూ ఆమోదించిన రాష్ట్రదివాళాలకు సంబంధించిన (ఆంధ్రప్రదేశ్ విస్తరణ, సవరణ) బిల్లు (1965)కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. 1920 సంవత్సరంలో ఆమోదించిన రాష్ట్రీయ దివాళాలచట్టం ఆంధ్రప్రాంతంలోనూ 185 ఫసలీదివాళాలచట్టం తెలంగాణాప్రాంతంలోనూ అమలులో వున్నాయి. ఆంధ్రప్రదేశ్ అంతటిలోనూ ఇందుకుగా బంధించి ఒకేచట్టం వర్తింపచెయ్యడానికి 1920 రాష్ట్రీయ దివాళాలచట్టాన్ని అవసరమైన సవరణలతో తెలంగాణాప్రాంతానికికూడా ఇప్పుడు విస్తరింపచెయ్యబడుతుంది. ఇంతకుముందు తెలంగాణా ప్రాంతములో ఇందుకుసంబంధించి అమలులో వున్న చట్టం రద్దు అవుతుంది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ స్టేట్ కౌన్సిల్ సమావేశం

హైదరాబాద్, అక్టో 29

స్టేట్ కౌన్సిలర్ల రిక్విజిషన్‌పై ఏర్పరుచబడిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం అక్టోబర్ 31వ తేదీనాడు ఉదయము 10 గంటలకు హిమాయత్‌నగర్‌లోని మాధ్యమిక పాఠశాలయందు జరుగగలదు ఈ సమావేశమునందు సంఘములో ఈ మధ్య జరిగిన పరిణామములు చర్చకు రాగలవు.

అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ

కేంద్ర మంత్రి సంజీవరెడ్డి అధ్యక్షతన పునరుద్ధరణ సంఘ సమావేశం

హైదరాబాద్ అక్టో 29

అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ సంఘ సమావేశం కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ ఎస. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సందర్భమున హిందూ మత ధర్మాదాయాల కమీషనర్ శ్రీ జి. నారాయణశెట్టి సమర్పించిన అభివృద్ధి నివేదికను పరిశీలించడమైనది.

ఈ సమావేశమునకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి, న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్, డా॥ బి. రామకృష్ణారావు, దివాన్ బహదూర్ యస్. అరాము దయ్యంగార్, రాజా వన్నాలాల్ పిట్టి, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ విజయ భాస్కరరెడ్డి, శ్రీ ఎం. సత్యనారాయణ, శ్రీ అనారసీ లాల్ గుప్త హాజరయ్యారు.

ప్రభుత్వమునకు మాజీ ధర్మాదాయ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య మరణమునకై సంతాపమును తెలిపుచ్చి, అయన ఈ దేవాలయ పునరుద్ధరణకై చేసిన అపార కృషిని ప్రశంసించారు

కీర్తిశేషులు వెంకటామయ్య స్థానే న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కార్యనిర్వాహక సంఘమునకు అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు

రిటైరైన ఇంజనీరు శ్రీ ఆర్. వెంకటరమణను అహోబిలం వద్ద ఆలయనిర్మాణపుపనులను తనిఖీ చేయవలసిందిగా నిర్ణయించారు. నిర్మాణమున కగు వ్యయములో ఒకటిన్నర శాతము ఇతనికి వేతనముగా ఇవ్వనిశ్చయించారు. యం. యల్ సి శ్రీ యన్. ఆనందాచారి ఈ ఆలయనిర్మాణ లెక్కలను తనిఖీ చేయు గౌరవ ఆడిటర్‌గా నిరణయించారు.

అన్నిదేవాలయముల ఆదాయములను ఆయాదేవాలయములకైంకర్యములకు వినియోగించాలని ప్రతి దేవాలయమునకు దాని ఆదాయ వ్యయములను తనిఖీ చేయు నిమిత్తం ఒక మ్యానేజింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ప్రతిదేవాలయమునకు సంబంధించిన భూఆస్తిని తెలుపు ఒకపట్టిని తయారు చేయవలసిందిగా కమిషనర్ ఆదేశింపబడెను. ఆనేక దేవాలయముల భూఆస్తి ఎకరాల తరబడి అన్యాయంగా ఇతరులు అనుభవిస్తున్నారని ఇట్టి ఉత్తరువు చేశారు

ఈ పునరుద్ధరణ సంఘమును సమావేశము రాబోవు మార్చి ఏప్రిలు నెలలో అహోబిలమందు ఏర్పాటు చెయ్యాలని తీర్మానించడమైంది.

ఈ దేవాలయ పునరుద్ధరణ విషయం 1968 సెప్టెంబరు 9 తేదీన చర్చకు తెచ్చింది శ్రీ సంజీవరెడ్డిగారే ఈ పునరుద్ధరణకు 20 లక్షలు అంచనా వేసబడి ఒక కార్యనిర్వాహక సంఘం ఏర్పాటుచేయబడింది. 1968లో 10,000 రూపాయలు 1964లో 1,88,000 రూపాయలు వసూలైనవి ఈ సంవత్సరంలో ఇంతవరకు 4,81,000 రూపాయలు వసూలైంది టి టి దేవస్థానం వారు ఒక సత్రనిర్మాణానికి నీటివరఫరాకు ఇచ్చు విరాళం వంశపారంపర్య దేవాలయ ట్రస్టీ రాజగోపుర గర్భాలయ విమానాలకు తెచ్చించిన ద్రవ్యములో కలిసి ఇప్పటికి 12.27 లక్షలైంది

ఇంతవరకు జరిగిన పనులు

నీటి సరఫరా పథకమునకు 79,000 మంజూరు చేయబడింది ఈపని రాబోవు సంవత్సరం నెలలో ప్రారంభింపబడును సత్రనిర్మాణానికి 8,25000 రూపాయలు అంచనా ఆమోదింపబడింది దేవాలయం వద్ద రోడ్డు నిర్మాణకార్యక్రమం కూడా ఆమోదింపబడింది.

పానుగంటి శతవార్షికోత్సవాలు

పాతి ఉపన్యాసాల వ్యాసరచన పోటీ బహుమతుల వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 29

శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారాయ శత జయోత్సవాలు రేపు రవీంద్ర భారతిలో రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన జరుగుతాయి. రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రారంభిస్తారు శ్రీయుతులు మొక్కపాటి నరసింహశాస్త్రి, బంధా కనకలింగేశ్వరరావు, రావూరి సత్యనారాయణ ప్రసంగిస్తారు.

పాతి ఉపన్యాసాల వ్యాసరచన పోటీ బహుమతి విజేతలకు బహుమతులందజేయబడుతాయి.

ఈవ్యాస పోటీ బహుమతి విజేతలు వీరు;

సీనియర్ల విభాగము: ప్రథమ- శ్రీ వి. వెంకటేశ్వరశర్మ (వివేక వర్ధని కాలేజి), ద్వితీయ- శ్రీ వి. హెచ్. లక్ష్మీపతిశెట్టి (ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజి గుంటూరు), జూనియర్ల విభాగము శ్రీ కె. వి. హనుమంతరావు (హిందూ కాలేజి గుంటూరు), కుమారి జి. విజయలక్ష్మి (శారదా మునిసిపల్ కాలిజీయేట్ పాఠశాల అనంతపూర్).

కెప్టెన్ బి. వి. రావ్ సంతాపసభ

హైదరాబాదు, అక్టోబరు 29

నిన్న చిక్కడపల్లిలో కీ॥శే॥ కెప్టెన్ విజయరఘునందనరావుగారు భారత దేశముపై పాకిస్తాన్ జరిపిన దండయాత్రను ఎదుర్కొనుటలో ఛాంబ్. ఝూరియన్ విభాగమునందు వీరోచితముగా పోరాడి అమరులు కానినందులకు సంతాపసభ జరుపబడినది. సభకు స్థానికకౌన్సిలర్ యస్. యాదగిరి అధ్యక్షత వహించిరి. న్యాయశాఖా మాత్యులు శ్రీ పి. వి. నరసింహారావు గారు స్థానికశాసనసభ్యులు టి. అంజయ్యగారు యువజనసంఘ కార్యదర్శి జగదీశ్వరరావ్ ఉపన్యసించిరి. శ్రీ యల్. పి. కుటుంబరావుగారు సంతాప తీర్మానము చదివి వినిపించగా, సభవారు గౌరవసూచకముగా రెండు నిముషములు మౌనమును పాటించిరి. తదుపరి యుద్ధవిశేషములను తెలియపరుచు ఫిల్మ్ ప్రదర్శనముతో సభ ముగిసినది.

లెఫ్టినెంట్ కర్నల్ డా॥ గార్కు వీడ్కోలు

సికింద్రాబాద్ సెంట్రల్ స్కూలు విద్యార్థి అధ్యాపక వర్గం సన్మానం

బృందం

సికింద్రాబాద్, అక్టోబర్ 29

లెఫ్టినెంట్ కర్నల్ డా॥ గుర్బీరసింగ్ డాగూర్‌కు సికింద్రాబాదు సెంట్రల్ స్కూలు విద్యార్థి అధ్యాపక బృందం నేటి ఉదయం పాఠశాల ఆవరణ (వికెట్)లో జరిగిన సభలో వీడ్కోలిచ్చారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి సభాధ్యక్షతవహించారు. బ్రిగేడియర్ సయీద్ కర్నల్ అల్వేడ్ మేజర్ రామానుజం ప్రముఖులు సభలో పాల్గొన్నారు. బ్రిగేడియర్ సయీద్ శ్రీ డాగూరు విద్యాలయానికిచేసిన సేవల నుద్గమించారు శ్రీ కె. సుకుమారన్, (సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్) విద్యాలయం తరఫున వీడ్కోలుపత్రం సమర్పించారు.

శ్రీ శ్యామనారాయణ ఖండల్‌వాల్ హిందీలోను, శ్రీ ఎం. చంద్రశేఖరశర్మ సంస్కృతంలోను శ్రీ డాగూర్ సేవలను ప్రశంసిస్తూ రచించిన కవితను చదివారు. కుమారి ఎలిజబెత్ శామన్ పర్మినీసుందర్శనం శ్రీ ఎ. ఎస్. ఎస్. రావు రచించిన ఆంగ్లకవితను ఆలపించినారు. శ్రీ భోజరెడ్డి శ్రీ డాగూరు సేవలనభినందించారు.

ఆంధ్ర విశ్వసాహితి కథల పోటీ ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 29

ఆంధ్ర విశ్వసాహితి కథానికలపోటీ ఫలితాలు ఇవి:

మొదటి బహుమతి (రూ. 116/-) "మానవుడు" కథ- శ్రీ ఈశ్వర్, ప్రదాసు; రెండవ బహుమతి (రూ. 75/-) "సైరో" కథ- శ్రీ బి. శ్రీరామమూర్తి, గుంటూరు; మూడవ బహుమతి (రూ. 50/-) "ఎగ్సుకు సళ్ళతడి" కథ కుమారి శిష్టా శకుంతల.

శ్రీయుతులు ఉప శ్రీ. శ్రీపాద సోమేశ్వరరావు, పోతుకూచి సాంబశివరావు, నిర్ణేతలుగా వ్యవహరించారు మరో పన్నెండు కథానికలు విశ్వసాహితిలో ప్రచురణార్థము ఉత్తమముగా ఎంచబడినవి కూడా. .....

రంగూన్ అక్టోబరు 29

పిట్టాగ్ నదిలో వరదలువచ్చిన ఫలితంగా టువాంగు జిల్లాలో 80 వేల ఎకరాల పరిధిగల భూమి మునిగిపోయిందని నేను ఇక్కడ వెల్లడైనది.

నిన్న టువాంగు జిల్లాలోని హైస్కూలు ప్రయోగశాలలోకి వరదలు బాగా లోనికిరపాయవాలు పేలి ప్రయోగశాల బాగా దెబ్బతిన్నది.

హైద్రాబాద్‌లో అత్యాధునాతనమైన అనమాన ప్రదర్శనల నిచ్చుచున్న

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

గోషామహల్ - హైద్రాబాద్

నేడు, రేపు 8 ఆటలు: 8-00, 6-15, 9-30

"మా ప్రదర్శనం గురించి ప్రముఖ అభినందనలు" ప్రారంభోత్సవ సందర్భమున యీ ప్రదర్శనను తిలకించి యున్నాను. దీనిలో ప్రతివారు ప్రముఖ కార్యక్రమములు ప్రదర్శించియున్నారు. అత్యుత్తమ ప్రదర్శనలు చక్కనున్నందుకు మేనేజిమెంటును, కళాకారులను అభినందించుచున్నాను కొన్ని సాహస కృత్యములు ప్రతివారు జ్ఞాపకముంచుకో తగినట్టివి.

జి. ఎమ్. సయీద్
బ్రిగేడియర్ కమాండర్
ఆంధ్ర (ఇండిపెండెంట్) సబ్ ఏరియా

లోకాన్లైడ్ విద్యార్థులకు సర్కస్ కూపన్లు చూపిన తక్కువ రేట్లమీద ప్రవేశము కలదు.

నోట:- ఆకాశంలో 40 మైళ్ళ వేడిలో కనిపించే సర్వులైట్ గోషామహల్ గేట్ ఓరియంటల్ సర్కస్‌దని మాత్రమే గమనించండి. పోటీదారుల దుష్ప్రచారాలను నమ్మవద్దు.

A. A. ఫోన్ నెం: 46006

ప్రతిపాటా మీ మధురమైన అనుభూతుల బాట

పండిత పామర రంజకంగా అద్భుత శృంగార సంగీత రసఖండంగా సమర్పించబడిన అపురూప మహోజ్జ్వల సమ్మోహన కళాసృష్టి అని ప్రశంసింపబడుతున్న మనోజ్ఞ చిత్రం.

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు *

(కొంతభాగం రంగుల్లో)

దర్శకత్వం, ఎడిటింగ్: సంగీతం: పర్యవేక్షణ:
ఎ. సంజీవ్‌రావు కె. వి. మహాదేవన్ ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

కాంప్రధాన భూమికలో పోషించిన మాతన నటులు కె. విశ్వేశ్వరరావు, అపూర్వ సంక్లిష్ట పాత్రను నటించిన నిర్జన సాగర గీతాంజలి, ప్రభాకర రెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, కర్మల మున్నగువారు.

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 6-00, 9-30

మరియు శ్రీ నివాస్ — వరంగల్

కమనీయమైన ఈ చిత్రం గీతాలను వివిధ భారతిలో వినండి

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by N Narotham Reddy M. A. for the Golconda Publications Ltd Golkondaprinting Press, Hyderabad (A. P.)

సెంట్రల్ రైల్వే

దిగువ సుదాహరించిన పనికి 11-11-1965 మధ్యాహ్నం 12-00 గం. వరకు పర్సంటేజ్ పద్ధతులపైన సీలిత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

చెల్లించ వలసిన డిపాజిట్

పని పేరు	పనియొక్క అంచనా విలువ	సెక్యూరిటీ ధరావతు డిపాజిట్	శాతం	మొత్తం డిపాజిట్	శాతం	పూర్తి చేయవలసిన గడువు
కాజీపేట్: స్టేషన్ బిల్డింగ్ కాగుచేయుట నీటి సప్లయి మరియు డ్రైనేజ్ ఏర్పాట్లు మరియు వంపర్లకు 2 యూనిట్ల టైప్ I క్వార్టర్స్ నిర్మాణం.	రు. 80,000/-	రు. 800/-	రు. 1200/-	రు. 1500/-	నెలలు

ఇతర వివరములు టెండర్ ఫారములు ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

ప్రకటన

వరంగల్, ఎమ్. జి. ఎమ్ ఆస్పత్రిలో 1-11-1965 నుండి ప్రారంభించనున్న రేడియో గ్రాఫర్లు మరియు డార్క్‌రూమ్ అసిస్టెంట్ల శిక్షణలో ప్రవేశమునకు (భారతీయులు) అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ వివరములు దిగువపొందు పరుచబడినవి.

(1) రేడియో గ్రాఫర్ల శిక్షణ: (సీట్ల సంఖ్య 5 మాత్రమే)

విద్యా యోగ్యతలు: సైన్సు తప్పనిసరి సబ్జెక్టుగా అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. హైస్. ఎస్. సి., మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను.

వయస్సు: శిక్షణలో ప్రవేశించునప్పటికి అభ్యర్థులు 16 సం. కు పైగాను 25 సం. లోపు వయస్సు కలిగి యుండవలెను.

స్టయిపెండ్స్: శిక్షణ కాలంలో నెలకు రు. 60/- స్టయిపెండ్ చెల్లించబడును.

శిక్షణ కాలం 9 మాసములు.

(2) డార్క్‌రూమ్ అసిస్టెంట్స్ శిక్షణ: (సీట్ల సంఖ్య 2 మాత్రమే)

విద్యా యోగ్యతలు: సైన్సు తప్పనిసరి సబ్జెక్టుగా అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. హైస్. ఎస్. సి., మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష.

వయస్సు: శిక్షణలో ప్రవేశించునప్పటికి అభ్యర్థులు 16 సం. కు పైగాను 25 సంవత్సరముల లోపు వయస్సు కలిగి యుండవలెను.

స్టయిపెండ్స్: యీ అభ్యర్థులకు ఎట్టి స్టయిపెండ్ యివ్వబడదు.

శిక్షణ కాలం 6 మాసములు.

శిక్షణ పూర్తయిన తరువాత అభ్యర్థులు సివిల్ లోగాని లేక మిలిటరీలో గాని కనీసం 8 సం. లోపు గవర్నమెంట్ సర్వీసులో పనిచేయవలెను.

దరఖాస్తులు 10-11-65 సా॥ 5-0 గం. లోపున దిగువ వారికి అందజేయవలెను.

డాక్టర్ బి. ధర్మారావు
సూపరింటెండెంట్,
ఎమ్. జి. ఎమ్. ఆస్పత్రి, వరంగల్.